

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL TV6

సంపుటి : 10 సంచిక : 221 సోమవారం 27 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : 05



## చొరబాటుదారులను బహిష్కరిస్తాం!

- మమత, కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులకు బిర్యానీలు తినిపించారు
- మే 5 తర్వాత చొరబాటుదారులను ఏరివేస్తాం
- కనికరం లేకుండా గూండాలను ఆటకట్టిస్తాం
- బంగాల్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా హెచ్చరికలు

2

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత



- పరిష్కారంపై సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలన్న చంద్రబాబు
- పెట్రోల్, డీజిల్ కొరతతో బంకుల మూసివేతపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్యానిక్ కొనుగోళ్లతో ఒక్కసారిగా 50 శాతంపైగా పెరిగిన డిమాండ్
- ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం

**అమరావతి**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా కొరతతో బంకుల మూసివే తపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. ముంబై నుంచి ఉదయం అమరావతికి బయలుదేరే ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఉన్నతాధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాల వారీగా ప్రస్తుత పరిస్థితిని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 4,510 పెట్రోల్ బంకులు ఉండగా పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా దాదాపు 421 బంకులు మూతపడ్డాయని తెలి పారు. సరఫరా గతం కంటే 10 శాతం పెరిగినా ప్యానిక్ కొను గోళ్ల కారణంగా అనేక బంకుల్లో రద్దీ కనిపిస్తోందని అధికారులు తెలిపారు. సాధారణ రోజుల్లో రోజుకు 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9,048 కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలు జరుగుతాయని వివరించారు. కొరత ఉందనే ఆందోళనతో -

మిగతా3లో



## డీజిల్, పెట్రోల్ కొరత లేదు

- చిన్నపాటి లోపాలు వల్లే బంకులు మూతపడుతున్నాయి
- రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల
- ఇంధన నిల్వలు, సరఫరా తీరుపై ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి
- ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని స్పష్టం

## మహిళలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులను శిక్షిస్తాం



- మహా జంగిల్ రాజ్ నుంచి విముక్తి కల్పిస్తాం
- బంగాల్‌లో నేతలు 'మా'ను ఏడిపించారు
- మహిళలను హింసించే గూండాలకు అండగా నిలుస్తున్నారు
- మోదీ విమర్శలు

2

## తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తా

**అనంతబాబు రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే నిజాలు**

**అనంతబాబు సాక్షులను బెదిరించారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడి**



**అమరావతి**

తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తానని డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు సాక్షులను ఎమ్మెల్సీ అనంతబాబు బెదిరించారని రిమాండ్ రిపోర్టులో వెల్లడైంది. సాక్షులకు డబ్బులిచ్చి తప్పుడు సాక్ష్యం చెప్పించడం ద్వారా శిక్ష నుంచి తప్పించుకోవాలని కుట్ర పన్నారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేశారు. అనంతబాబును అరెస్టు చేయకుంటే పారిపోయే అవకాశం ఉందని - మిగతా3లో

## దీదీ రాజ్యంలో ప్రజాస్వామ్యం ఖూనీ



- రాష్ట్రంలో ఉన్నది ప్రజాస్వామ్యం కాదు
- తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) గూండారాజ్ నడుస్తోంది
- బెంగాల్‌లో ప్రజాస్వామ్యం కనుమరుగైంది
- కేవలం టీఎంసీ గూండాల రాజ్యమే నడుస్తోంది

# ప్రపంచం చూపు విశాఖ వైపు

- ఇంకొన్ని గంటల్లో 'గూగుల్ మెగా డేటా సెంటర్'కు శంకుస్థాపన
- విశాఖలో గూగుల్ మెగా డేటా సెంటర్, ఏఐ హబ్
- ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- గూగుల్ డేటా సెంటర్ రాకతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన విశాఖ



**అమరావతి**

ఉక్కు నగరం విశాఖ ఏఐ స్థావరంగా రూపాంతరం చెందే ఘడియలు సమీపిస్తున్నాయి. ఐటీ స్థావరాలుగా వెలుగొందుతున్న హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి మహానగరాల సరసన మన విశాఖను చేర్చే శుభ ముహూర్తం ఇంకొన్ని గంటల్లోనే సాకారం కానుంది. ప్రతిష్ఠాత్మక గూగుల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద, అత్యాధునిక మెగా డేటా సెంటర్, ఏఐ హబ్‌కు సీఎం చంద్రబాబు మరో రెండ్రోజుల్లో భూమి పూజ చేయనున్నారు. ఈ మెగా ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు ప్రపంచమంతా విశాఖ వైపు చూసేలా చేసింది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఈ సుందర సాగరతీర నగరంలో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నాయి. ఐటీ, సెమీకండక్టర్ రంగాల్లో భారీగా పెట్టుబడులు రానున్నాయి. ఉపాధి అవకాశాల కల్పతరువుగా విశాఖ మారనుంది. - మిగతా3లో



## ఆ ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయండి

- రాజ్యసభ ఛైర్మన్‌ను కోరిన ఆప్
- ఆప్‌ను వీడిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు
- వారిపై అనర్హత వేటు వేయాలని రాజ్యసభ ఛైర్మన్‌ను కోరిన ఆమ్ ఆద్మీ

## టోల్ గేట్ సిబ్బందిపై ఎమ్మెల్యే అనుచరుల దాడి

- సీఎం చంద్రబాబు ఆగ్రహం
- టోల్ గేట్ సిబ్బందిపై ఎమ్మెల్యే అనుచరుల దాడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం
- సురేంద్రబాబు అనుచరులపై కేసులు నమోదు చేయాలని ఆదేశం
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఉపేక్షించొద్దని స్పష్టం





## టేకాఫ్ అవుతుండగా స్విస్ విమానంలో మంటలు

- ఎమర్జెన్సీ ప్రకటించిన దిల్లీ ఎయిర్‌పోర్ట్
- దిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో స్విస్ విమానం టేకాఫ్ అవుతుండగా ప్రమాదం
- ఒక్కసారిగా చెలరేగిన మంటలు
- ఎమర్జెన్సీ స్లైడ్స్ ద్వారా ప్రయాణికులను కిందకు దించిన సిబ్బంది

## జనగణనలో ప్రతీ పౌరుడు పాల్గొనాలి

- తొలిసారిగా క్రిటికాలిటీ దశకు 'కల్పకం' న్యూక్లియర్ రియాక్టర్
- ఇదొక చారిత్రక మైలురాయి: ప్రధాని మోదీ
- సెల్ఫ్ ఎన్యుమరేషన్‌తో సమయం ఆదా
- బ్రెజిల్ జూన్ను పోటీల్లో భారత్ విజయాలు భేష్
- మన్ కీ బాత్ 133వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ



# డీజిల్, పెట్రోల్ కొరత లేదు

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏమాత్రం లేదని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పౌర సరఫరాల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని ఇంధన నిల్వలు, సరఫరా తీరుపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. సరఫరా గొలుసులో చోటుచేసుకున్న చిన్నపాటి సాంకేతిక లోపాల వల్ల కొన్ని బంకులు మూతపడటాన్ని సోషల్ మీడియాలో భూతద్దంలో చూపిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, జేసీలు నిరంతరం మీడియా ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. అనవసర భయాందోళనల వల్ల వినియోగదారులు తమ అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల సరఫరా వ్యవస్థపై అదనపు భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. కొన్నిచోట్ల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, లీటరుకు ఐదు రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.



### అధికారులకు దిశానిర్దేశం

అంతేకాకుండా చట్ట విరుద్ధంగా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై పోలీసు, రెవెన్యూ, తూనికల కొలతల శాఖలు సమన్వయంతో దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి మొబైల్ స్క్వాడ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ వినియోగదారులకు డబ్బాలు, డ్రమ్ముల్లో పెట్రోల్ పోయవద్దని నిబంధన ఉన్నప్పటికీ, రబీ కోతలు, ఆక్వా సాగు దృష్ట్యా రైతులు ఇబ్బంది పడకూడదని మంత్రి సూచించారు. రైతులకు బల్క్‌గా ఇంధనం ఇచ్చేందుకు అధికారుల సంతకంతో కూడిన ప్రత్యేక ఓచర్లను జారీ చేస్తామని వెల్లడించారు. నిన్నటి కంటే ఇవాళ పరిస్థితి మెరుగుపడిందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కారణాలతో 411 బంకులు మాత్రమే తాత్కాలికంగా మూతపడ్డాయని వివరించారు. వీటిని తక్షణమే పునరుద్ధరించేలా ఆయిల్ కంపెనీలు చర్యలు తీసుకోవాలి అని మంత్రి మనోహర్ తెలిపారు.

### అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

అదే విధంగా ఆయిల్ డిపోల నుంచి అవుట్‌లెట్స్‌కు నిరంతరం సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని మంత్రి నాదెండ్ల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రైవేటు ఆయిల్ కంపెనీల డిపోలను కూడా తనిఖీ చేయాలని, డీలర్ అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తే క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించి, ఎక్కడా గొడవలు జరగకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాహనదారులు సంయమనం పాటించాలని, ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు.

మార్కాపురం జిల్లాలో పెట్రోలు, డీజిల్ కొరత వేధిస్తోంది. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. పెట్రోల్, డీజిల్ ఉన్న బంకుల వద్ద వాహనాల రద్దీ కొనసాగుతోంది. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి ప్రాంతాల్లో దాదాపుగా బంకులు మూతపడ్డాయి. మార్కాపురంలోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకులో ఉదయం నుంచి ద్విచక్ర వాహనాలు బారులు తీరాయి. ఇంధన కొరత, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సీఎస్, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు.

# ప్రపంచం చూపు విశాఖ వైపు

-మొదటిపేజీ తరువాయి

ఐటీ దిగ్గజం గూగుల్ రూ.లక్షా 35 వేల కోట్లతో విశాఖలో ఏర్పాటు చేస్తున్న మెగా డేటా సెంటర్, ఏఐ హబ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 28న భూమి పూజ చేయనున్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటు చేసేది కేవలం డేటా సెంటర్ కాదు! అదో ఏఐ మెగా హబ్! ఇక్కడ డేటా సెంటర్‌తో పాటు వివిధ సంస్థలకు ఏఐ ఆధారిత కంప్యూటింగ్ సేవలు అందించే మౌలిక వసతులు, భారీ ఎత్తున డేటా స్టోరేజీ, అత్యంత వేగవంతమైన కమ్యూనికేషన్ సదుపాయాలు వంటివి ఏర్పాటవుతాయి. ఇది ఓ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు. సముద్ర గర్భంలో వేసే కేబుళ్లతో అభివద్ధి చేసే ఇంటర్నేషనల్ సబ్‌సీ గేట్‌వేతో వివిధ దేశాలతో అనుసంధానం ఏర్పడుతుంది. గూగుల్ క్లౌడ్ ఏఐకి సంబంధించి మొత్తం ఆసియాకే విశాఖ గేట్‌వేగా మారనుంది.



### ఒక గిగావాట్‌కుపైగా సామర్థ్యంతో

విశాఖ, అనకాపల్లి జిల్లాల పరిధిలో గూగుల్ సంస్థ ఒక గిగావాట్‌కుపైగా సామర్థ్యంతో మూడు చోట్ల డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తోంది. వీటి కోసం రాష్ట్ర ప్రభుత్వం తర్లువాడతో 266.6 ఎకరాలు, అడవివరంలో 160 ఎకరాలు, అనకాపల్లి జిల్లా రాంబిల్లి వద్ద 174.80 ఎకరాలు కేటాయించింది. 2028 నాటికి ఈ మూడు డేటా సెంటర్లను పూర్తిచేయాలన్నది గూగుల్ లక్ష్యం. తొలిదశలో తర్లువాడలో ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్‌కు ఈ నెల 28న శంకుస్థాపన చేస్తున్నారు. వైజాగ్ మెగా డేటా పార్క్ లిమిటెడ్ పేరుతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టుకు అదానీ సంస్థ మౌలిక వసతుల భాగస్వామిగా ఉంది. గూగుల్ మెగా డేటా సెంటర్ ప్రకటనతో యావత్ ప్రపంచం దృష్టిని విశాఖ ఆకర్షించింది. డేటా సెంటర్‌తో విశాఖ రూపురేఖలు మారిపోతాయని స్వయంగా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ 2025 అక్టోబర్‌లో అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఐటీ, టెక్నాలజీ రంగంలో విశాఖకు పెట్టుబడులు తరలిరావడానికి, ఆ ఎకోసిస్టమ్ ఏర్పడేందుకు, పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచేందుకు పటిష్ఠమైన దారులు పరచనుంది.

### విశాఖకు రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ సంస్థలు

గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ప్రకటన తర్వాత రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ సంస్థలు కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. మరిన్ని ఐటీ ,ఏఐ, క్లౌడ్, సెమీకండక్టర్ కంపెనీలు విశాఖకు తరలివచ్చేందుకు గూగుల్ డేటా సెంటర్ దోహదం చేస్తుందన్నది నిపుణుల అభిప్రాయం. ఏఐ మోడల్ డెవలప్‌మెంట్‌కు కావాల్సిన కంప్యూటింగ్ అవసరాల కోసం అనేక స్టార్టప్‌లు, ఏఐ ల్యాబ్‌లు, రీసెర్చ్ సెంటర్లు, ఇంక్యుబేటర్లు, టెస్టింగ్ సెంటర్లు, = ఒణ ల్యాబ్‌లు కూడా విశాఖలో ఏర్పాటవుతాయని వారు చెబుతున్న మాట.

కేవలం డేటా సెంటర్‌తో వేలల్లో ఉద్యోగాలు రావు. కానీ విశాఖలో గూగుల్ ఏఐ సేవలు అందించే మెగా హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. దీనికి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డేటా సైంటిస్ట్‌లు, ఏఐ, మెషీన్ లెర్నింగ్ నిపుణులతో పాటు, విద్యుత్ సరఫరా, కూలింగ్, నెట్‌వర్కింగ్ వ్యవస్థల నిర్వహణకు అవసరమైన హార్డ్‌వేర్ నిపుణులూ పెద్ద సంఖ్యలో అవసరమవుతారు. డేటా సెంటర్‌కు సమీపంలో ఉంటే కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకునేందుకు ఏఐ ఆధారిత కంపెనీలన్నీ విశాఖకు తరలివస్తాయి. దానికి అవసరమైన ఏకోసిస్టమ్ ఏర్పాటవుతుంది.

### లక్షా 88 వేల ఉద్యోగావకాశాలు

గూగుల్‌తో పాటు దాని ఆధారంగా ఏర్పాటయ్యే కంపెనీల్లో కలిపి లక్షా 88 వేల దాకా ఉద్యోగావకాశాలు వస్తాయని అంచనా. అటు డేటా సెంటర్ల నిర్మాణ సమయంలో మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ వంటి రంగాలకు చెందిన నిపుణులు, నిర్మాణరంగ కార్మికులకు అందరికీ కలిపి సుమారు 60 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్‌గేర్లు, కూలింగ్ సిస్టమ్‌లు, బిల్డింగ్ మెటీరియల్, యూపీఎస్‌లు, జనరేటర్లు వంటి బ్యాకప్ పవర్ సరఫరాదారులు, వర్కర్లకూ ఉపాధి లభిస్తుంది. వీటికి అవసరమైన పరికరాలు సరఫరా చేసే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటవుతాయి. స్థిరాస్తి, నిర్మాణ, రవాణా, ఆతిథ్య రంగాలకూ ఊతం దక్కుతుంది. దేశ, విదేశాలకు చెందిన ఐటీ, సాఫ్ట్‌వేర్ నిపుణుల రాకపోకలతో ఎయిర్ కనెక్టివిటీ పెరుగుతుంది.

### పెద్ద సంఖ్యలో విద్యాసంస్థలు

ఏఐ, ఎంఐలపై పనిచేసే కంపెనీలకు కావాల్సిన నిపుణుల్ని తయారుచేసేందుకు విశాఖ చుట్టుపక్కలకు విద్యాసంస్థలూ పెద్ద సంఖ్యలో వస్తాయి. ఇప్పటికే ఉన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలూ ఏఐ, ఎంఐ, డేటా ఇంజినీరింగ్‌ల్లో ప్రత్యేక కోర్సులు ప్రారంభిస్తాయి. విశాఖలో డేటా పార్క్ శంకుస్థాపనకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో పాటు ఆ సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ నెల 27న ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న సీఎం చంద్రబాబు అదే రోజు సాయంత్రం గూగుల్ ప్రతినిధుల గౌరవార్థం విందు ఇస్తున్నారు. 28న జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 2019కి ముందే అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో రూ.70 వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటుకు అదానీ సంస్థ సిద్ధమైంది. 2019లో కాపులుప్పాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన కూడా జరిగింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అదానీ గ్రూప్‌ని ముప్పుతిప్పలు పెట్టింది. ప్రాజెక్టును 30 వేల కోట్లకు కుదించేలా చేసింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ ఉదాసీనత వల్ల ఆ ప్రాజెక్టు కూడా ఆచరణ రూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక

# డీలిమిటేషన్ అధికార కూటమికి బ్రహ్మాస్త్రం

డీలిమిటేషన్ దెబ్బ నుంచి తృటిలో వైసీపీ తప్పించుకుంది. పార్లమెంట్ లో ఈ నెల 17న ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమి పాలు కావడం వైసీపీకి లోలోపల ఆనందాన్ని ఇచ్చింది అని అంటున్నారు. ఎందుకంటే ఈ బిల్లు కనుక సవ్యంగా పాస్ అయి ఉంటే ఏపీలో తొలి దెబ్బ వైసీపీకే పడేది అని అంటున్నారు. అధికారంలో కూటమి ప్రభుత్వం ఉంది. చంద్రబాబు సీఎంగా ఉన్నారు. ఆయన అపర చాణక్యంతో డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది అంటే వైసీపీ బలమంతా దూది పింజె మాదిరిగా ఎగిరిపోయేదని విశ్లేషణ లు ఉన్నాయి. వైసీపీ బలం ఉన్న చోట్ వీక్ చేస్తూ ఆ పార్టీ పుట్టె ముంచగలిగే విధంగా ఈ డీలిమిటేషన్ అధికార కూటమికి ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేసేది అని అంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్. ఇక్కడ ఫ్యాన్ పార్టీ కకావికలు అయ్యే విధంగా కూటమి భారీ స్కెచ్ రూపొందించింది అన్న వార్తలు కూడా ఆ మధ్య వినిపించాయి. ఆఖరికి వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల సైతం రెండు ముక్కలు అయ్యేదని వైసీపీ కుటుంబానికి యాభై ఏళ్ళుగా కంచుకోటగా ఉన్న ప్రాంతం పూర్తిగా కొత్త రూపు సంతరించుకుంటే జగన్ కి పోటీ చేసేందుకు సైతం వేరే నియోజకవర్గం ఎంపిక చేసుకునే పరిస్థితి ఉండేదని కూడా చర్చ సాగింది. అంతే కాదు వైసీపీకి చెందిన దిగ్గజ నేతల స్థావరాలు సైతం డీలిమిటేషన్ ప్రక్రియలో కొట్టుకుని పోయేవని కూడా ప్రచా రం సాగింది. అయితే డీలిటేషన్ ప్రక్రియ అన్నదే లేకుండా చివరిలో ఇండియా కూటమి యాంటీ చేసి గండి కొట్టింది. మహిళా బిల్లుని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని డీలిమిటేషన్ కాకుండా చేశారు అని జగన్ భారీ ట్వీట్ చేసి మరీ జాతీయ స్థాయిలో విపక్షాలను విమర్శించినా లోగుట్టు అయితే వైసీపీకి ఈ పరిణామం మహదానందం కలిగించింది అని అంటున్నా రు. విపక్షం అంతా ఒక్కటిగా నిలిచి బిల్లుని ఓడించకపోతే ఈపాటికి దేశంలో విపక్షాల భయాలు సందేహాలు ఎలా ఉన్నా ఏపీలో మాత్రం వైసీపీకి అసలుకే ఎసరు వచ్చేసి ఉండేదని అంటున్నారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు అని అంటున్నారు. అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి ఇంకా చేతిలో మూడేళ్ళ పాటు అధికారం ఉంది. దాంతో పాటుగా పట్టుదలకు మారు పేరు అయిన ఆయన మరో రూపంలో కనుక ఈ డీలిమిటేషన్ బిల్లు తీసుకుని వస్తే ఎలా అన్నదే చర్చగా ఉంది. అంతే కాకుండా ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బీజేపీ ఉంది. కేంద్రంలో టీడీపీ మంత్రులు ఉన్నారు. కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియ జాతీయ స్థాయిలో నిలిచిపోయినా ఏపీ తెలంగాణా రాష్ట్రాల మేరకు అసెంబ్లీ సీట్ల పెంపుదలకు గట్టిగా పట్టుబట్టి ఒప్పించినట్లు అయితే ఆ రూపంలో అయినా సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అదే జరిగితే పులి మీద పుట్ర అన్నట్లు మరో కొత్త ముప్పు వైసీపీకి పొంచి ఉన్నట్లే అని అంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతానికి మాత్రం వైసీపీకి భారీ రిలాక్స్ అయితే వచ్చిందని అంటు న్నారు. మరి ఇంతా చేసి ఎందుకు డీలిమిటేషన్ బిల్లుకు వైసీపీ మద్దతు ఇచ్చింది అంటే అక్కడే ఉంది రాజకీయ మతలబు అని అంటున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కి చెడ్డ కాకుండా అక్కడ ఓటేసినా మనసంతా డీలిమిటేషన్ బెంగతోనే నిండిపోయిందని అంటున్నారు. అలా వైసీపీ బెంగ పడిన వేళ కాగల కార్యాన్ని ఇండియా కూటమి తీర్చేసింది అని అంటు న్నారు. మొత్తం మీద అయితే రాహుల్ గాంధీకి వైసీపీ థాంక్స్ చెప్పుకోవాలని సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ పడుతున్నారు

## రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత

-మొదటిపేజీ తరువాయి

కొనుగోళ్లు భారీగా పెరిగాయని అధికారులు తెలిపారు. శనివారం రోజు 10,345 కిలో లీటర్ల పెట్రోల్, 14,156 కిలో లీటర్ల డీజిల్ అమ్మకం జరిగినట్లు అధికారులు వివరించారు. సాధారణ అమ్మకం కంటే ఒక్కసారిగా 50 శాతం అమ్మకాలు పెరగడంతో బంకుల్లో నిల్వలు అయిపోతున్నాయని అధికారులు వివరించారు. ఆందోళన కొనుగోళ్ల కారణంగా సరఫరా పెరిగినా వినియోగదారులు అనేక చోట్ల బారులు తీరి కొనుగోళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

ఆక్వా రంగంలో డ్రమ్‌లలో కొనుగోళ్లు జరుపుతారని వారికి పెట్రో ఉత్పత్తులు విక్రయించే విషయంలో సమస్య తలెత్తుతోందన్నారు. పరిష్కారం చూపేందుకు కలెక్టర్లు, ఫిషరీష్ శాఖ అధికారులు వెంటనే కార్యాచరణ అమలు చేయాలని ఈ సందర్భంగా సీఎం అధికారులను అదేశించారు. ప్రభుత్వ శాఖలు తీసుకున్న చర్యలు, సమస్య పరిష్కారంపై సాయంత్రంలోగా తనకు నివేదిక ఇవ్వాలని సీఎం అధికారులను అదేశించారు.

### రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ కొరత లేదు

రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ పరిస్థితిపై మంత్రి నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.” రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ కొరత లేదు. సరఫరాలో వచ్చిన చిన్నపాటి లోపాలు వల్లే బంకులు మూతపడుతున్నాయి. ఇంధనానికి ఎలాంటి లోటు లేదు, ఆందోళన అవసరం లేదు. సమాచార, ప్రసార మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు వివరాలు తెలపాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించుకోవాలి. పలు చోట్ల కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. చట్ట విరుద్ధంగా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠినంగా చర్యలు. వాహనదారుల్లో భయాందోళనలతో సరఫరా చైన్ దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయిల్ డిపోల్లో జిల్లా అధికారులు నిత్య పరిశీలన చేయాలి. ప్రైవేటు ఆయిల్ కంపెనీల డిపోలు, అవుట్‌లెట్‌లనూ తనిఖీలు చేయాలి. భయాందోళనతో గొడవలు జరగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలి.” అని మంత్రి నాదెండ్ల తలిపారు.

### బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు

మరోవైపు రాష్ట్రంలోని పలుచోట్ల పెట్రోల్, డీజిల్ కొరత అధికమైంది. శుక్రవారం రాత్రి మొదలైన ఈ సమస్య శనివారం, నేడు(ఆదివారం) మరింత తీవ్రమైంది. చాలా మంది అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేయడంతో నిల్వల తగ్గిపోతున్నాయి. పలుచోట్ల పెద్ద ప్లాస్టిక్ డబ్బాలు, డ్రమ్ముల్లో డీజిల్ కొని తీసుకెళ్తున్నారు. దీంతో బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. స్టాక్ ఉన్నచోట జనం బారులు తీరుతున్నారు. వరి కోత యంత్రాలు, ఆక్వా సాగులో ఏరియేటర్లకు డీజిల్ కావాలంటూ రైతులు బంకుల వద్ద క్యూ కడుతున్నారు.

## టోల్ గేట్ సిబ్బందిపై ఎమ్మెల్యే అనుచరుల దాడి

టోల్‌గేట్ సిబ్బందిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనుచరుల దాడిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టోల్‌గేట్ సిబ్బందిపై దాడికి దిగిన సురేంద్రబాబు అనుచరులపై కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె – తిరుపతి రహదారిపై గండబోయినపల్లె వద్ద టోల్‌గేట్ సిబ్బందితో నిన్న(శనివారం) ఎమ్మెల్యే సురేంద్రబాబు అనుచరుల వాగ్వాదం, దాడికి పాల్పడ్డారు. దీనిపై స్పందించిన చంద్రబాబు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం గండబోయినపల్లె టోల్ గేట్ సిబ్బందిపై అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అనుచరుల దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. హైవే టోల్ సిబ్బందిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనుచరులు దాడికి పాల్పడ్డారు. గండబోయినపల్లె టోల్ ప్లాజా వద్ద ఓ మహిళ, మేనేజర్ రవి, సిబ్బందిపై దాడి చేశారు. ఎమ్మెల్యే బండిని ఆపుతారా అంటూ ఉద్యోగి శ్రీలత, మేనేజర్ రవిపై దాడి చేసిన దృశ్యాలు సీసీ కెమెరాల ద్వారా బయటపడ్డాయి. మేనేజర్ రవిని కొట్టడంతో పాటు లాక్కెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డయ్యాయి.

## ‘తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తా’

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. దళిత యువకుడు, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ఎమ్మెల్సీ అనంతబాబు వీడియోకాల్ చేసి మరీ బెదిరించారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు తెలిపారు. కోర్టులో తప్పుడు సాక్ష్యం చెప్పకుంటే చంపి శవాలను మాయం చేస్తానని భయపెట్టినట్లు వెల్లడించారు. సాక్షులకు రూ.లక్ష చొప్పున ఇచ్చి ప్రలోభాలకు గురిచేయడంతో పాటు వారి నుంచి ఖాళీ పత్రాలపై సంతకాలు తీసుకున్నారని వివరించారు. కోర్టులో తమకు అనుకూలంగా మాట్లాడకపోతే ఈ పత్రాలను అడ్డుపెట్టుకుని వారిని వేధించేందుకు కుట్ర పన్నారని పేర్కొన్నారు. అనంతబాబు అనుచరులు కడియాల చిన్నబాబు, కడియాల సతీశ్, మాగంటి రాంబాబు సాక్షులను ఓ అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లి బేరసారాలు నడిపారని తెలిపారు. దీని వెనుక ప్రధాన కుట్రదారు ఎమ్మెల్సీ అనంతబాబేనని పోలీసులు తేల్చారు.

### హత్య కేసులో సాక్షులకు లంచమిచ్చి

నిందితుడు అనంతబాబు సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో విచారణకు అంతరాయం కలిగించి, కీలక సాక్షులను భయపెట్టడం ద్వారా నేరానికి పాల్పడ్డారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు. తద్వారా హత్య కేసులో కోర్టు విధించిన షరతులను ఉల్లంఘించారని తెలిపారు. ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తులో అనంతబాబు ప్రధాన సూత్రధారి అని వెల్లడైందన్నారు. హత్య కేసులో సాక్షులకు లంచమిచ్చి, తప్పుడు సాక్ష్యం చెప్పించడం ద్వారా శిక్ష నుంచి తప్పించుకోవాలనే పన్నాగం ప్రాథమికంగా రుజువైందని పేర్కొన్నారు. సహ నిందితుల వాంగ్మూలాలు ఏ1 పాత్రను బలపరుస్తున్నాయని స్పష్టం చేశారు.

### నిందితునికి గతంలో నేర చరిత్ర

అరెస్టు నుంచి తప్పించుకుని 4 రోజులపాటు పరారవ్వడం కూడా ఆయనలోని నేరభావనను ప్రతిబింబిస్తోందని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అనంతబాబును అరెస్టు చేయకుంటే పారిపోవడానికి అనేక అవకాశాలున్నాయని, సాక్ష్యాలను తారుమారు చేయగలరని తెలిపారు. ఫిర్యాదుదారు కుటుంబసభ్యుల భద్రతకు నిరంతరం ముప్పు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. నిందితునికి గతంలో నేర చరిత్ర ఉందని రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు.

### న్యాయం జరిగే అవకాశం ఉండదు

ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని మరికొంతమంది ముఖ్య సాక్షులను విచారించాల్సి ఉందన్నారు. పరారీలో ఉన్న కడియాల చిన్నబాబు, కడియాల సతీశ్‌ను అరెస్టు చేయాలని తెలిపారు. ఈ కేసుకు అనుబంధంగా ఉన్న హత్య కేసులో 48 మంది ప్రాసిక్యూషన్ సాక్షులున్నారని వెల్లడించారు. వారి విషయంలో ఏ మాత్రం జోక్యం చేసుకున్నా బాధిత కుటుంబానికి న్యాయం జరిగే అవకాశం ఉండదని తెలిపారు.

## వలంటీర్ల వ్యవస్థ ముగింపేనా...

**విశాఖపట్టణం :** వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు వైసీపీ ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థ. ఈ వాలంటీర్ సిస్టమ్‌ను వైసీపీ దుర్వినియోగం చేసిందన్నదానిపైనే ఏపీ ఎన్నికల వేళ పెద్దఎత్తున చర్చ జరిగింది. వాలంటీర్ల సెంట్రిక్‌గానే ఎలక్షన్ ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలో కూటమి వాలంటీర్లపై అప్పట్లోనే సీరియస్ కామెంట్స్ చేసింది. ఇక పవర్‌లోకి వచ్చాక వాలంటీర్ల ముచ్చటే తీయకుండా సున్నితంగా ఆ సిస్టమ్‌కు చెక్ పెట్టగలిగింది.వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని అప్పట్లో సర్పంచ్‌లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా క్లియర్ కట్ క్లారిటీ ఇచ్చేశారాయన. అసలు వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ అసలు వ్యవస్థలోనే లేరని చెప్పేశారు. దీంతో కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శించింది వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని అటాక్ చేసింది. అయితే ఇప్పుడు వైసీపీ కూడా వాలంటీర్ వ్యవస్థపై యూటర్న్ తీసుకుంది. అప్పుడు జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు క్యాడర్ మనసు గెలుచుకునేందుకు సరికొత్త స్టేట్‌మెంట్స్‌తో ఇండికేషన్స్ పంపిస్తోంది.గత ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి వాలంటీర్ వ్యవస్థే కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ మధ్య కామెంట్స్ చేశారు.

వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు వైసీపీ ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థ. ఈ వాలంటీర్ సిస్టమ్‌ను వైసీపీ దుర్వినియోగం చేసిందన్నదానిపైనే ఏపీ ఎన్నికల వేళ పెద్దఎత్తున చర్చ జరిగింది. వాలంటీర్ల సెంట్రిక్‌గానే ఎలక్షన్ ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలో కూటమి వాలంటీర్లపై అప్పట్లోనే సీరియస్ కామెంట్స్ చేసింది. ఇక పవర్‌లోకి వచ్చాక వాలంటీర్ల ముచ్చటే తీయకుండా సున్నితంగా ఆ సిస్టమ్‌కు చెక్ పెట్టగలిగింది.వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని అప్పట్లో సర్పంచ్‌లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా క్లియర్ కట్ క్లారిటీ ఇచ్చేశారాయన. అసలు వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ అసలు వ్యవస్థలోనే లేరని చెప్పేశారు. దీంతో కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శించింది వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని అటాక్ చేసింది. అయితే ఇప్పుడు వైసీపీ కూడా వాలంటీర్ వ్యవస్థపై యూటర్న్ తీసుకుంది. అప్పుడు జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు క్యాడర్ మనసు గెలుచుకునేందుకు సరికొత్త స్టేట్‌మెంట్స్‌తో ఇండికేషన్స్ పంపిస్తోంది.గత ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి వాలంటీర్ వ్యవస్థే కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ మధ్య కామెంట్స్ చేశారు.

# దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి శశిభూషణ్ ఆర్థిక సాయం.

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 26

దివంగత జర్నలిస్ట్ పసుపులేటి రత్నం 4వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త ముచ్చుకోట శశి భూషణ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. రత్నం ఆత్మశాంతి కొరకు అందరూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.లి అనంతరం రత్నం జ్ఞాపకార్థం దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణ కేంద్రానికి శశిభూషణ్ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. తదనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశ రు,ఈకార్యక్రమం లో వికలాంగుల నెట్ వర్క్ నాయకులు రఘునాథరెడ్డి, సాయికుమార్, శివాజీ రాజారెడ్డి, టైలరింగ్ అభ్యర్థులు, ఆర్గనైజర్ గూగూడు వలి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించే వ్యక్తి వరప్రసాద్

## - మాజీ మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌కు పుట్టపర్తిలో ఘన సన్మానం

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్26:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పులివెందుల మాజీ మున్సిపల్ ఛైర్మన్ వల్లేపు వరప్రసాద్ ని పుట్టపర్తిలో ఘనంగా సత్కరించారు. పులివెందుల మాజీ మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి సమీప బంధువు,పుట్టపర్తి మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఓబులపతి ప్రత్యేక ఆహ్వానం మేరకు వరప్రసాద్ పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీలో వరప్రసాద్ అందిస్తున్న సేవలను,ఇటీవల వారికి దక్కిన రాష్ట్రస్థాయి పదవిని పురస్కరించుకుని ఓబులపతి మరియు సత్యసాయి జిల్లా వైసీపీ ఆర్.ఎం.పి డాక్టర్ల విభాగ జిల్లా కార్యదర్శి హనుమంత్ రెడ్డి కలిసి వరప్రసాద్ ని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పుట్టపర్తి మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఓబులపతి మాట్లాడుతూ వరప్రసాద్ గతంలో పులివెందుల మున్సిపల్ ఛైర్మన్‌గా పదవిలో ఉన్నప్పుడు పట్టణ అభివృద్ధికి చేసిన కృషి అమోఘమని ప్రశంసించారు. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించే తత్వం,పార్టీ బలోపేతానికి ఆయన పడుతున్న శ్రమను గుర్తించే అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించిందని వారు పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పులివెందుల మాజీ మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, పులివెందుల వైసీపీ నాయకులు వేణుగోపాల్



యాదవ్,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కార్తీక్,వైసీపీ నాయకుడు పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ,బీసీల అభ్యున్నతికి,పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## - పోస్టర్లు ఆవిష్కరించిన సిఐ శ్రీరామ్

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 26 కంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు ఉచిత కంటిపుర చికిత్స కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉచిత కంటి పోర చికిత్స పోస్టర్లను ఆదివారం అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్, రిచ్ కిడ్ ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి, పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ హరి, చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, మురళి, రాఘవేంద్ర రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కులయప్ప లు పోస్టర్లను అర్బన్ పోలీస్ స్టేషన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ పుట్టపర్తి, కంభం తిరుమలరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ మహాత్రమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జయమ్మ కాలనీలోనీ వెంకటప్ప మెమోరియల్ స్కూల్ నందు ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి మాత్రలు, అద్దాలు, ఉచితంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్కడికి వచ్చిన వారికి భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాల కోసం 8247705346,8247637864,9441131083 నంబర్లకు సంప్రదించాలన్నారు.



# సేవా దృక్పథంతో ముందుకు సాగితే మంచి మార్పులు సాధ్యమవుతాయి.

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 26

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మాసాంతర సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి సంస్థ చైర్మన్ బీ. చక్రపాణి రెడ్డి అధ్యక్షత వహించగా, కన్వీనర్ రంగారెడ్డి , రీజనల్ చైర్మన్ ఎం. రామ్మో హన్ రెడ్డి , డా. రంగయ్య,పి. సుభాష్ అదేవిధంగా సంస్థకు చెందిన పలువురు మానవత సభ్యులు ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బీ. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి. సంస్థ చేపట్టే కార్యక్రమాలకు సభ్యులందరూ సహకరించి మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సమావేశం చివరలో సభ్యులందరూ సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొనాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయ వంతంగా ముగిసింది.



# ఘనంగా జనగణన 2కె రన్ అవగాహన కార్యక్రమం

## - పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఆర్డీవో, కమిషనర్, ఎంఈఓ హజ్ కమిటీ డైరెక్టర్




పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 26:

భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న 'జనగణన-2027'పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదివారం పులివెందుల పట్టణంలో భారీ 2కె రన్ కార్యక్రమాన్ని స్థానిక గాంధీ సర్కిల్ వద్ద ఆర్డీవో చిన్నయ్య ,కమిషనర్ ముని కుమార్, ఎంఈఓ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా ల చేతుల మీదుగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ మరియు వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం




విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాలను గాంధీ సర్కిల్ నుండి పూల అంగళ్ల వరకు ఉత్సాహంగా కొనసాగింది.ఈ సందర్భంగా ఆర్డీవో పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనగణన ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా స్వీయ గణన సెల్ఫ్ ఎన్మరేషన్ ఎనిమరేషన్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.రన్ ముగిసిన అనంతరం స్వీయ గణన పూర్తి చేసిన ప్రజలకు మరియు సిబ్బందికి ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ మరియు హజ్ కమిటీ డైరెక్టర్ బాషా కలిసి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,రెవెన్యూ మరియు విద్యాశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది,స్వయం సహాయక సంఘాల సభ్యులు, జనగణన ఫీల్డ్ ట్రైనర్లు, ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 26

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రజలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాటా ్లడుతూ ధర్మం, అహింస, సమానత్వం వంటి మహో న్నత విలువలను ప్రపంచానికి తెలియజేసిన వాసవీ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వాసవీ మాత చూపించిన సత్య మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించాలని పిలుపునిచ్చారు.భక్తి శ్రద్ధలతో శ్రీ వాసవీ మాత ఉత్సవాలను నిర్వహిస్తూ, ధర్మం, నీతి, సేవాభావం వంటి మహత్తర విలువలను మన జీవితాల్లో ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుద్దామని పిలుపునిచ్చారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

## - ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఏప్రిల్ 26

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగం గా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ సందడి వేడుకల్లో వైసిపి నాయకులు





సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 26

సింహాద్రిపురం మండలం లోమడ గ్రామంలో ఆదివారం ప్రభు కుమార్ భాగ్యలక్ష్మి వివాహ సందడి కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పి ఏ విలేకర్ రవిశేఖర్ యాదవ్ , కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పి ఏ రాఘవ రెడ్డి , పవన్ చంద్రారెడ్డి,ఎన్.జనార్ధన్ రెడ్డి,హృషి కేశవరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి,పి.వీర ప్రసాద్ ,రాజబాబు ఎమ్ పి టి సి,లక్షుమయ్య,లు ఆహ్వాదకరమైన వాతావరణంలో పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎస్వీ రచనలు అందిస్తూ వివాహ బంధం పవిత్రమైనదని తెలియజేశారు. అనంతరం వివాహ వేడుకల్లో పలువురితో ఆప్యాయంగా గడిపారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

## - కాలభైరవస్వామి ఆలయం వద్ద ఘనంగా పూజా కార్యక్రమాలు

## - పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు.. అన్నదాన, ప్రసాద వితరణ కార్యక్రమాలు



కదిలించే వార్త ధర్మవరం ఏప్రిల్ 26

ధర్మవరం పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న కాలభైరవస్వామి ఆలయంలో ప్రతి ఏటా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం పూజారి ధనుంజయఆచారి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలను నిర్వహించారు. స్వామి వారి చిత్రపటాన్ని పూలతో అందంగా అలంకరించి.. పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూజారి ధనుంజయఆచారి మాట్లాడుతూ 17వ శతాబ్ధంలోనే కాలజ్ఞానాన్ని రచించి రానున్న కాలాల్లో జరగబోయే సంఘటనలను ఊహించి చెప్పిన గొప్ప తత్వవేత్త బ్రహ్మంగారు అని అన్నారు. ఇప్పటికే ఆయన చెప్పిన అనేక సంఘటనలు జరిగాయన్నారు. కుల, మత బేధాల లేకుండా ఆ రోజుల్లోనే అనేక బోధనలు చేశారన్నారు. ఎన్ని తరాలు మారినా ఆయన చెప్పిన కాలజ్ఞానాన్ని స్మరించుకుంటారన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమములో పాల్గొన్న బిసివి అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ



కదిలించే వార్త పెనుగొండ ఏప్రిల్ 26

శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం మాగేచెరువు గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమములో పాల్గొన్న బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు,రాష్ట్ర మైనారిటీ వింగ్ యాంద్రస్,సోమందేపల్లి మండల బహుజన చైతన్య వేదిక కార్యదర్శి మరియు మాజీ ఎంపీటీసీ మూర్తి,బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు వితరణ.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 26

వాసవి జయంతి సందర్భంగా వేసవికాలం రీత్యా వేంపల్లె ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ వితరణ కార్యక్రమం నిర్వహించామని అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వేంపల్లెలోని ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు, అమ్మవారిశాల వద్ద,మెయిన్ బజార్లో పాదచారులకు, ప్రజలకు 1200 మజ్జిగ ప్యాకెట్లు వితరణ చేశామని తెలిపారు.దాతల సహకారం మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు మరియు అవోపా కార్యవర్గ సభ్యులకు అవోపా అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.

## అందరి చూపు జనసేన వైపే.

### - క్యూ కడుతున్న బడా నేతలు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 26

జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్ హరీష్ నేతృత్వంలో జనసేన పార్టీ వేంపల్లె మండల నాయకులు గోసుల ఆంజనేయులు మాట్లాడుతూ, ఏపీ రాజకీయాల్లో అనూహ్య మార్పులు వస్తున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల పెంపు కచ్చితంగా ఉంటుందని ప్రచారం జరుగుతుంది.దీనితో టిడిపిలో హౌస్ఫుల్ బోర్డులు, వైసీపీలో అనిచ్చితి అందువల్ల అందరి చూపు జనసేన వైపే మల్లుతున్నాయి. పవన్ కళ్యాణ్ అనుమతిస్తే కండువా కప్పుకోవడానికి భారీగా నేతలు క్యూ కడుతున్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి నుంచి భారీగా వలసలు ఉంటాయని పేర్కొన్నారు. ఏపీలో అసెంబ్లీ సీట్లు 175 నుంచి ఏకంగా 269కి ఎంపీ సీట్లు 25 నుంచి 38 కి పెరిగే అవకాశం ఉందన్న వార్తలు ఆశావాహులకు బంపర్ ఆఫర్ గా మెలిగాయి. ఒకవేళ సీట్లు పెరిగితే జనసేనకు పొత్తులో భాగంగా 50 నుంచి 70 అసెంబ్లీ స్థానాలు 10 ఎంపీ స్థానాలు కచ్చితంగా ఉంటాయని ధీమాతో నేతలు ఆశిస్తున్నారు . దీనితో కింగ్ కాకపోయినా పవన్ కళ్యాణ్ కింగ్ మేకర్ అవుతారని నేతలు నమ్ముతున్నారు. అందువల్ల ఇప్పటినుంచే జనసేనలో చేరి గ్రౌండ్ లెవెల్ వర్క్ చేస్తే టికెట్లు ఖాయమని నేతలు ఆశిస్తున్నారు. అందువల్ల అందరి చూపు జనసేన వైపే పడిందని జనసేన నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, దేవా, శ్యామ్,పట్టం ఉదయ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీజిల్,పెట్రోల్ కొరతను అరికట్టండి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 26

గత వారం రోజులుగా నియోజకవర్గంలో పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజా సరుకు రవాణా వాహనాలు అక్కడక్కడ నిలిచిపోతున్నాయని పెట్రోల్ డీజిల్ కొరత వల్ల నిత్యవసర సరుకుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త(ఇన్‌చార్జ్)మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రభుత్వం ఒకవైపు చెపుతుంటే దానికి భిన్నంగా పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం కొరతను ఎందుకు నివారించలేకపోతుందని ప్రశ్నించారు. ప్రజలకు పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. పెట్రోల్, డీజిల్ సరఫరా లేదని యుద్ధం పేరుతో ధరలు పెంచాలని చూస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం తక్షణమే పెట్రోల్ బంకులన్నీ తనిఖీ చేసి కృత్రిమ కొరత సష్టిస్తున్న బంకు యజమానులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పెట్రోల్, డీజిల్ కొరత వల్ల రవాణా రంగం పూర్తిగా దెబ్బతింటుందని, నిత్యావసర ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందనిఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సంఘం గ్రూప్స్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో పతి వైద్య శిబిరం



కడప ఏప్రిల్ 26 కదిలించే వార్త

సంఘం గ్రూప్స్ యజమాని షేక్ నసీరుద్దీన్ తమ తనయులు పారిశ్రామవేత్త జహీరుద్దీన్, డాక్టర్ నజీముద్దీన్, మాజీ కార్పొరేటర్ జాకీరుద్దీన్ ల ఆధ్వర్యంలో అగాడిలోని సంఘం బీడీ ఫ్యాక్టరీ కార్మికులకు పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మహిళలు పిల్లలు పెద్ద విశేషంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు నసీరుద్దీన్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో పరమాత్మ ఉందని ఆదివారం కడప నగరం అగాడివీధిలో ఉన్న సంగం బీడీ ఫ్యాక్టరీ లో హోమియోపతి ఆయుష్ విభాగం వారి ద్వారా ఉచిత హోమియోపతి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్ షాకీర్ హుస్సేన్, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గతంలో గ్యాస్, నేడు డీజిల్ బి పెట్రోల్ కోసం వినియోగదారుల అవస్థలు

### - డీజిల్ కొరత పరిస్థితుల ప్రభావమా లేక కృత్రిమమా
### - ఆందోళన పరిస్థితులను చక్కదిద్దాలంటున్న ప్రజలు



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 26

గడచిన రెండు మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా డీజల్ మరియు పెట్రోల్ కొరత కృత్రిమమా లేక పరిస్థితుల ప్రభావమా అన్న అనుమానంలో ప్రజలు ఆలోచిస్తుండగా గతంలో గ్యాస్ కోసం నేడు డీజిల్ మరియు పెట్రోల్ కోసం పెట్రోల్ బంకుల ముందు బారులు తీరడానికి గల కారణాలను ప్రభుత్వం పరిశీలించి పరిస్థితులను చక్కదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా కొన్ని రోజుల క్రితం వరకు గ్యాస్ వినియోగం మాదిరే పెట్రోలు మరియు డీజిల్ కు కొరత ఏర్పడుతుందన్న అంచనాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించేలా కేంద్రం వ్యవహరించి ఇతర దేశాల నుండి పెట్రోల్ మరియు డీజల్ ను దిగుమతి చేసుకొని కొరతకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నప్పటికీ గత రెండు మూడు రోజులుగా ఏపీలో విభిన్నమైన పరిస్థితులు నెలకొని అనూహ్యంగా కొన్ని జిల్లాల్లో కొరత ఏర్పడడానికి గల కారణాలను వాస్తవ పరిస్థితులను అధికారులు గ్రహించాలని, రాష్ట్రవ్యాప్తంగా 4,510 పెట్రోల్ బంకులు ఉండగా ఇంధన కొరతతో సుమారు 421 బంకులు మూతపడినట్లు అధికారుల దృష్టికి రాగా, కొన్నిచోట్ల నో స్టాక్ బోర్డులు ఒక్కసారిగా ప్రజలను ఆందోళన పడుతుండగా పెద్ద ఎత్తున ప్రజలు కూడా రోడ్లమీదకి వచ్చి బంకుల వద్ద బారులు తీరడం పట్ల అధికారులు విస్మయం వ్యక్తం చేస్తుండగా, డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా గతంతో పోలిస్తే పది శాతం పెరిగినప్పటికీ కొరత వస్తుందన్న ఆందోళనతో వాహనదారులు భారీగా కొనుగోలు చేయడమే ప్రస్తుత రద్దీకి కారణమని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఏది ఏమైనప్పటికీ అధికార యంత్రాంగం చమురు సంస్థల ప్రతినిధులతో సమీక్షలు నిర్వహించి సంక్షోభ సమయంలో చమురు సంస్థలు మరింత సమర్ధవంతంగా పనిచేసేటట్లు చూడాలని, కృత్రిమ కొరత సృష్టించి వినియోగదారులకు అసౌకర్యం కలిగించడం సరికాదని, సరఫరాలో తలెత్తిన ఇబ్బందులను అధిగమించే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు వేడుకుంటున్నారు.

## ప్రజా సంకల్ప వేదిక.

### - రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వీరనాల గృహాలక్ష్మి రాయల్.





వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 26

స్థానిక పట్టణంలో ఆదివారం నాడు ఆర్ అండ్ బి బంగ్లాలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వీరనాల గృహలక్ష్మి రాయల్ అధ్యక్షతన ప్రజా సంకల్ప వేదికకు సంబంధించినపలు విభాగాల ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ విభాగం కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె.గంగయ్య, పిజిఆర్ కడప జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్, కడప జిల్లా మీడియా విభాగం వైస్ ప్రెసిడెంట్ గోసల ఆంజనేయులు, ప్రజా సమస్యల పరిష్కార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్ అలీ, కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముస్లిం మైనారిటీ షేక్ షబ్బీర్, మహిళా విభాగం కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ కల మల్ల ఇంద్రావతి, వేంపల్లి మండల ప్రెసిడెంట్ చిన్న ఓబులేష్,రైతు విభాగ సంఘం వేంపల్లి మండల ప్రెసిడెంట్ అన్నం.రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 26:

డాక్టర్ వైఎస్ఆర్ ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్ ఆదివారం సాయంత్రం సాంస్కృతిక సౌరభాలతో కళకళలాడింది.వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్‌కు చెందిన విద్యార్థులు యువరాజ డాన్స్ మాస్టర్ పర్యవేక్షణలో అద్భుతమైన నృత్య ప్రదర్శనలు చేశారు. మహాగణపతి,నా అందం చూడు మామయ్య, వస్తున్నాయి ఫీలింగ్స్ వంటి ప్రాచుర్యం పొందిన పాటలకు చిన్నారులు వేసిన స్టెప్పులు అలరించాయి.చిన్నారుల ప్రతిభను చూసి ముగ్ధులైన ప్రేక్షకులు కరతాల ధ్వనులతో వారిని ఉత్సాహపరిచారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఈ ఆటపాటల్లో భాగస్వాములవ్వడంతో లేక్ ఫ్రంట్ ప్రాంగణమంతా సందడి నెలకొంది.ఈ కార్యక్రమ ఏర్పాట్లను శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.పులివెందుల ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు తమ ప్రతిభను చాటుకునే వేదికను కల్పించడమే ఈ వారాంతపు వేడుకల ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వరప్రసాద్ రెడ్డి మరియు శిల్పారామం సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులు సామాజిక మార్గదర్శనులు.

### - మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 26

అనాదిగా బ్రాహ్మణులు సామాజిక మార్గదర్శనులు గా వున్నారని అటువంటి వ్యక్తులు నేడు ఆర్థికంగా చితికిపోవడం బాధాకరమని బ్రాహ్మణులు ను అన్ని విధాలుగా ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని మాజీరాజ్యసభ్యులు తులసిరెడ్డి అన్నారు. కడప ఐ ఎం ఏ హాలు లో రిటైర్డ్ ఎస్ పి సుబ్రహ్మణ్యం స్వామి అధ్యక్షతన జరిగిన బ్రాహ్మణ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తులసిరెడ్డి బ్రాహ్మణులు ను ఉద్దేశించి మాట్లాడుతూ పూర్వకాలం నుండి బ్రాహ్మణులు సనాతన దర్మం కాపాడుతూ వస్తున్నారని కొనియాడారు. ఆర్థికంగా బ్రాహ్మణులు వెనకబడి ఉండటం తో రాజకీయ పదవులు పొందలేక పోవడం బాధాకరమణి మేధావి వర్గానికి చెందిన బ్రాహ్మణులకు చట్ట సభలలో అవకాశం కల్పించాలని కోరారు.మత విద్వేషాలు రెచ్చకోట్టే వారిని దూరంగా ఉంచాలని మనిషి గా సమాజ ఐక్యత కోసం కృషి చేయాలనీ కోరారు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణులు ఆర్థికంగా వెనకబడి వున్నారని వారిని ఆదుకోవలసిన బాధ్యత ఉందని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ బిసి శాఖ నుండి దేవాదాయ శాఖ కు మార్పించడానికి కృషి చేస్తానని బ్రాహ్మణుల సమస్య లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనిపోతానని అన్నారు. జనసేన రాష్ట్ర నాయకులు జీవీ రమణ మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమానం గా చూసుకొనే బ్రాహ్మణులు నేడు దీన స్థితి లో ఉండటం బాధాకరమణి అన్నారు.బ్రాహ్మణులు పేర్కొన్న సమస్య లు వాస్తవ మేనని వారి సమస్యలు పవన్ కళ్యాణ్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు.బ్రాహ్మణ సమస్యలు పై తన సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి ప్రసాదరావు మాట్లాడుతూ బ్రాహ్మణ భవన్ లు మంజూరు చేయాలని క్రెడిట్ సొసైటీ పాలక మండలి ఏర్పాటు చేయాలనీ కోరారు. రఘునాథ రావు మాట్లాడుతూ ఆర్థిక వెనుక బడిన కమ్యూనిటీ లో 2%రిజర్వేషన్ బ్రాహ్మణులు కు ఇవ్వాలని కోరారు. అర్చక సంఘం అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ధూప దీప నైవేద్యం కింద సహాయం పొందే అర్చకుల పిల్లలు కు తల్లికి వందనం పథకం అమలు చేయాలనీ కోరారు. చంద్రమౌళి శర్మ మాట్లాడుతూ పేద బ్రాహ్మణులకు ఇండ్ల స్థలాలు తో పాటు ఇండ్లు మంజూరు చేయాలనీ కోరారు. అనంతరం వివిధ శాఖ ల లో పనిచేస్తున్న 30మంది ఉద్యోగులు కు సత్కారం చేశారు. దాదాపు 150మంది బ్రాహ్మణులు సమావేశం లో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ

### - అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు



కడప ఏప్రిల్ 26 కదిలించే వార్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ కార్యక్రమం అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం గ్రామం లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కృష్ణతో పాటు గంప మునయ్య, కోటపాటి నరసింహులు, మాచుపల్లి గంగయ్య, ఉప్పుటూరు దేవరాజు, పాలెం గోపాలయ్య, శీలం చంటి, పాలగిరి అశోక్, గుడిసెల వెంకటరమణ, మద్దూరు ఓబులేసు, నాగ దాసరి నాగభూషణం, గంధం వెంకటేశు, పిట్టు గోపయ్య, ఎంపీటీసీ చిన్న, గంధం శివశంకర్, గంపల శివయ్య, ముద్దా రాయుడు, బత్తిన తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి సాంస్కృతి కార్యక్రమాలు

**- ఎస్సీ మూర్చ రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్**

కడప ఏప్రిల్ 26 కదిలించే వార్త

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయిఈ ఉత్సవాల్లో భాగంగా కడప నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో ఈనెల ఏప్రిల్ 29, 30 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి చెక్కభజన మరియు కోలాటం పోటీలకు సంబంధించిన కరపత్రం, గోడ పోస్టర్లను ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ అధికారికంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమం బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు డాక్టర్ పుటిక వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శులు బత్తల శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్రీ అనంత కేశవ్, సుబ్రహ్మణ్యం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, ముత్తిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ రాష్ట్ర స్థాయి పోటీల ద్వారా గ్రామీణ సాంప్రదాయ కళలను ప్రోత్సహించడం, యువతలో సాంస్కృతిక విలువలను పెంపొందించడం



ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో కళాకారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ధార్మిక విద్యనభ్యసించడం ముస్లిం స్త్రీ పురుషుల లక్షణం. జామియతుస్సాలిహత్, 28వ వార్షిక సభ సందర్భంగా

**- అహమదున్నిసా సాహిబా.**

కడప ఏప్రిల్ 26 కదిలించే వార్త

కడప నగరంలోని అల్మాస్ పేట, వార్తఆఫీసు వెనుక జామియతుస్సాలిహత్, మదరసా మైదానం లో జామియతుస్సాలిహత్, 28వ వార్షిక సభ ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అహమదున్నిసా సాహిబా డైరెక్టర్ మధురసా అల్ హదియాత్ ఫర్ గర్ల్స్ విజయవాడ. మాట్లాడుతూ ప్రాపంచిక మరియు ధార్మిక విద్యనభ్యసించడం ముస్లిం స్త్రీ మరియు పురుషులపై విధి కాబట్టి వ్యక్తిత్వ పరిపక్వత ధార్మిక విద్య ద్వారా మరియు ప్రాపంచిక విద్య ద్వారా వైజ్ఞానికంగా ఎదగాలని అలా వెదిగినప్పుడే సమాజం బాగుపడుతుందని పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి షేక్ మెహబూబ్ చాంద్ ,కడప తహసీల్దార్, మాట్లాడుతూ ముస్లిం మహిళలలో సామాజికంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నటువంటి ముస్లిం మహిళలు ఇలాంటి మదరసాలలో విద్యను అభ్యసించి ఇస్లాం పద్ధతులను నేర్చుకోవడం ద్వారా బాల్యవివాహాలు తగ్గుతాయని తెలియజేశారు. అనంతరంజామియతుస్సాలిహత్, మదరసా విద్యార్థులు చాలా చక్కగా ఇస్లాం పద్ధతులు ముస్లిం మహిళా పొందవలసిన లక్షణాలు నిబంధనలు కట్టుబాట్లపై చక్కగా వివరించడం జరిగింది ఈరోజు స్త్రీలు కొంతమంది ఇస్లాం పద్ధతులకు వ్యతిరేకంగా వస్త్రధారణ ధరిస్తున్నారని దీనివల్ల ఇతరుల ఆలోచనలు వేరే విధంగా ఉంటాయని అందుకని వస్త్రాలు ధరించేటప్పుడు మన ప్రవక్త చెప్పిన పద్ధతి వచ్చిన అతిథులతో ప్రథమ స్థానం మార్కులు పొందిన విద్యార్థినికి గోల్డ్ మెడల్ ఇవ్వడం జరిగింది రెండవ స్థానం పొందిన విద్యార్థినికి సిల్వర్ మెడల్ ఇవ్వడం జరిగింది జామియతుస్సాలిహాత్ విద్యార్థినులు 22 మంది ప్రతిభావంతులైన రిదా-ఎ-ఆలమీయా మరియు డిగ్రీ సర్టిఫికేట్లు, మరియు 44 మంది విద్యార్థినులకు డిప్లొమా సర్టిఫికేట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జామియతుస్సాలిహాత్ సంస్థ డైరెక్టర్



ఇషాక్ అలీకడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డా॥ ముక్తార్ అహ్మద్ అధ్యక్షత వహించారు ఉపాధ్యక్షులు సయ్యద్ హిదాయతూల్లా , కార్యదర్శి షేక్ హిదాయతుల్లా తదితర సొసైటీ సభ్యులు పాల్గొన్నారు దాదాపు 800 మంది మహిళలు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- : ఈనెల 27వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ**

**- : సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..**

**- : రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి**

**- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :

– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయి.ఖజా.స్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

– ఈనెల 26వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి



నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. వడగాలుల అంచనా మరియు ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా, మరియు ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళలు సుదూర గ్రామాలు మరియు మండలాల నుండి వస్తున్నందున, ప్రజా భద్రత దృష్ట్యా మరియు వడదెబ్బను నివారించడానికి, సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

# ఉరవకొండ నియోజకవర్గం... కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామం

**- మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమం**

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :

– స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్ ఒ అత్యవసర సేవల వినియోగంపై అవగాహన – క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలపై సూచనలు.– జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూా ఆదేశాల మేరకు... అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, కూడేరు సి.ఐ జి.రాజుల ఆధ్వర్యంలో కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు – ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు పాల్గొని పోలీస్ శాఖ అందించిన మార్గనిర్దేశాన్ని ఆసక్తిగా స్వీకరించారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యం గా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే, శక్తి టీమ్ సేవలు, మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి కూడా తెలియజేశారు.– మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని అధికారులు హితవు పలికారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు.– అదేవిధంగా, గ్రామీణ



ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.– అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిధిలోని పోలీస్ స్టేషన్ కి లేదా 112 కి సమాచారం అందించాలని, తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ధన్నాసి మాణిక్యమ్మ 23వ వర్ధంతి

కడప, ఏప్రిల్ 26 కదిలించే వార్త



కడప నగరం ప్రొఫెసర్ కాలనీకి చెందిన ధన్నాసి వెంకట సుబ్బయ్య సతీమణి ధన్నాసి మాణిక్యమ్మ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆమె కుమారులు ఘనంగా నిర్వహించారు. మాణిక్యమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం కడప నగరంలోని స్నేహాలయ వృద్ధాశ్రమంలో ఆమె పెద్ద కుమారుడు, రిటైర్డ్ డి.ఎస్పీ దన్నాసి వెంకట కిషోర్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం పుణ్య కార్యక్రమ మన్నారు. ప్రతి ఒక్కరూ నిరాశ్రయులకు తమ వంతు సహాయం చేయడానికి ముందుకు రావాలన్నారు. నిరాశ్రయులకు సహాయం చేయడం ద్వార సంతృప్తి లభిస్తుందన్నారు. శుభ కార్యాలు, పెళ్లిళ్లు, జన్మదిన కార్యక్రమాలు నిర్వహించుకుని డబ్బులు వృధా చేయకుండా వృద్ధాశ్రమాలు, నిరాశ్రయులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపు నిచ్చారు. నేడు మనం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు యువతలో స్ఫూర్తి నింపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్యమ్మ కుమారులు డి రామ సుబ్బయ్య, డి వెంకటరమణ కుటుంబ సభ్యులు, మనమళ్లు, మనమరాళ్లు పాల్గొన్నారు. అనంతరం వృద్దులకు భోజనాలు వడ్డించి వారి ఆశీస్సులు పొందారు.

# వినియోగదారులు డీజిల్, పెట్రోల్ కొరత ఉందనే వదంతులు ఎవ్వరు కూడా నమ్మవద్దు..

**- : అన్ని పెట్రోల్ బంకులలో డీజిల్ మరియు పెట్రోల్ నిల్వలు ఉన్నాయి.. ఎక్కడ కూడా కొరతలేదు..**

**- : వినియోగదారులెవ్వరూ అవసరానికి మించి పెట్రోల్ మరియు డీజిల్ కొనుగోళ్లు చేయరాదు.. కృత్రిమ కొరత సృష్టించకూడదు..**

**- : ఎవరైనా పెట్రోల్ బంకుల యజమానులు స్టాక్ నిల్వచేసినా, బ్లాక్ మార్కెట్ చేసినా, కృత్రిమ కొరత సృష్టించినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలతో పాటుగా వారి లైసెన్సును రద్దు చేయడం జరుగుతుంది..**

**- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్**



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :

– జిల్లాలో అందరు వినియోగదారులు డీజిల్ మరియు పెట్రోల్ కొరత ఉందనే వదంతులు ఎవ్వరు కూడా నమ్మవద్దని, అన్ని పెట్రోల్ బంకులలో డీజిల్ మరియు పెట్రోల్ నిల్వలు ఉన్నాయని, ఎక్కడ కూడా కొరతలేదని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీజిల్ మరియు పెట్రోల్ కొరత ఏర్పడుతుందనే ఆందోళనలో వినియోగదారుల కొనుగోళ్లు భారీగా పెరిగినందువలన అనేక పెట్రోల్ బంకుల వద్ద రద్దీ కనిపిస్తోందన్నారు. జిల్లాలో రోజువారీ అమ్మకాలు పెట్రోల్ 2,57,000 లీటర్లు, డీజిల్ 3,83,000 లీటర్లు కాగా, తేదీ 25.04.2026 న ఒక్కరోజే పెట్రోలు 4,66,000 లీటర్లు డీజిల్ 6,11,000 లీటర్లు వినియోగదారులకు అమ్మకం చేయడం జరిగిందన్నారు. వినియోగదారులు డీజిల్ కొరత ఏర్పడుతుందనే ఉద్దేశంతో ప్యానిక్ కొనుగోళ్లు చేయడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో 211 పెట్రోల్ బంకులలో ప్రస్తుతం 14,45,000 లీటర్లు పెట్రోల్ మరియు 13,34,000 లీటర్ల డీజిల్ నిల్వలు ఉన్నాయని డీజిల్ కొరత ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులకు వారి అమ్మకాలకు సరిపడా డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా చేయవలయునని సంబంధిత ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లకు ఆదేశములు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని అందరు పెట్రోల్ బంకుల యజమానులు వారి అవసరానికి సరిపడా డీజిల్ మరియు పెట్రోల్ సంబంధిత ఆయిల్ కంపెనీల నుండి సరఫరా చేయించుకుని ఎటువంటి కొరత లేకుండా వినియోగదారులకు సరఫరా చేయాలని కోరడమైనదన్నారు. –లివినియోగదారు లెవ్వరూ అవసరానికి మించి పెట్రోల్ మరియు డీజిల్ కొనుగోళ్లు చేయరాదని, కృత్రిమ కొరత సృష్టించకూడదన్నారు. పెట్రోల్ బంకుల యజమానులు వినియోగదారులకు ప్లాస్టిక్ క్యాన్లు యందుగాని, బాటిళ్ళ యందుగాని, ఏ ఇతరమైన డ్రమ్ముల యందుగాని డీజల్ మరియు పెట్రోల్ నింపి అమ్మకము చేయరాదన్నారు. కేవలము వినియోగదారుల వాహనముల యందు మాత్రమే పెట్రోల్ మరియు డీజిల్ నింపి అమ్మకములు జరపవలెనన్నారు. జిల్లా నందు ఎవరైనా పెట్రోల్ బంకుల యజమానులు స్టాక్ నిల్వచేసినా, బ్లాక్ మార్కెట్ చేసినా కృత్రిమ కొరత సృష్టించినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలతో పాటుగా వారి లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని తెలియజేయడమైనన్నారు. పెట్రోల్ బంకులను పర్యవేక్షించుటకు రెవెన్యూ, పోలీసు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్లు మరియు లీగల్ మెట్రోలజీ అధికారులు టీములుగా ఏర్పడి ఎప్పటికప్పుడు పెట్రోలు బంకుల యందు పెట్రోల్ మరియు డీజిల్ కొరత లేకుండా ఎటువంటి రద్దీ లేకుండా పర్యవేక్షించవలయునన్నారు. జిల్లా నందుగల అందరు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు మరియు పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్లు వారి పరిధిలో గల అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేయుచూ పెట్రోల్ మరియు డీజిల్ కొరత రానివ్వకుండా పర్యవేక్షించాలన్నారు.

# చమురు నిల్వలపై ఆందోళన వద్దు జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్





పుట్టపర్తి, కదిలించే వార్త, ఏప్రిల్ 26: శ్రీ సత్యసాయి జిల్లాలో చమురు (పెట్రోల్, డీజిల్) కొరత ఉందన్న వార్తల్లో నిజం లేదని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆయన పలు పెట్రోల్ బంకులను స్వయంగా తనిఖీ చేసి, నిల్వల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని బంకుల్లో తగినంత చమురు నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా అక్రమంగా నిల్వలు ఉంచినా (Illegal Hoarding) చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు అనవసరంగా భయాందోళనలతో బంకుల వద్ద గుమిగూడవద్దని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో సంబంధిత రెవెన్యూ మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కమల్ అమృత్ వాణి-114 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం వ్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥

తాత్పర్యం. ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు. కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి. మాటలలో మాధుర్యం ఉండాలి. ప్రేమే బంధాలను బలపరుస్తుంది. కోపం దూరాన్ని పెంచుతుంది. సౌమ్యత జీవన సౌందర్యం. మాటలే సంబంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## హిందూపురంలో రూ. 79 కోట్లతో ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణానికి సన్నాహాలు





హిందూపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :

అమృత్ 2.0 పథకంలో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో మురుగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ. 79 కోట్ల భారీ వ్యయంతో లి28 ఎంఎల్డీ (మీణ)లి సామర్థ్యం గల సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ాూ) నిర్మాణానికి సన్నాహాలు ముమ్మరం చేసింది. రూ. 79 కోట్లు ఈ ప్రాజెక్ట్ పనుల కోసం ప్రముఖ జిందాల్ కంపెనీతో ఒప్పందం కుదిరింది. ప్లాంట్ నిర్మాణానికి సుమారు లి4.5 ఎకరాలలి స్థలం అవసరమని అధికారులు గుర్తించారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ గారు నేడు ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి సాంకేతికంగా అన్ని సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఒకవేళ ప్రతిపాదిత స్థలంలో ఇబ్బందులుంటే, ప్రత్యామ్నాయ స్థలాలను కూడా సిద్ధం చేయాలి." అని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ,ఆర్డీఓ ఆనంద్ కుమార్, జిందాల్ కంపెనీ ప్రాజెక్ట్ హెడ్, పబ్లిక్ హెల్త్ ఈఈ (జుజు)నరసింహ మూర్తి , తహశీల్దార్ వెంకటేశు,మరియు నీటి పారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా జనగణనలో భాగస్వాములు కావాలి

**- : అపోహలు వీడి ఈ నెల 30 వరకు కొనసాగనున్న స్వీయ గణనలో తమ వాస్తవిక పూర్తి వివరాలను ప్రజలు నమోదు చేయాలి**

**- : 5ఖ రన్‌ను ప్రారంభించి ఆద్యంతం పాల్గొని స్ఫూర్తినిచ్చిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**










**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :-** జిల్లాలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా జనగణనలో భాగస్వాములు కావాలని, అపోహలు వీడి ఈ నెల 30 వరకు కొనసాగనున్న స్వీయ గణనలో తమ వాస్తవిక పూర్తి వివరాలను ప్రజలు నమోదు చేయాలని, 5ఖ రన్‌ను ప్రారంభించి ఆద్యంతం పాల్గొని స్ఫూర్తినిచ్చిన ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పిలుపునిచ్చారు.- ఆదివారం ఉదయం అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద జనగణన 2027 పై అవగాహన కోసం ఏర్పాటు చేసిన లి"సెన్సస్ 5ఖ రన్" ను జిల్లా రెవెన్యూ అధికారి (ఞాా) మలోలా, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.- జనగణనపై ప్రజలలో అవగాహన పెంచడానికి చేపట్టిన ఈ కార్యక్రమం ఉదయం 7 గంటలకు అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, కోర్ట్ రోడ్, సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్, సప్తగిరి సర్కిల్ రాజు రోడ్ శ్రీ కంఠం సర్కిల్ ఆర్టీసీ బస్టాండ్ మీదుగా తిరిగి ఆర్ట్స్ కాలేజీకి చేరుకుంది. ఈ రన్ లో జిల్లా కలెక్టర్ స్వయంగా ఆద్యంతం పాల్గొని విద్యార్థులు, యువతకు ఉత్సాహపరుస్తు స్ఫూర్తిని నింపారు.- ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెన్సస్ 2027 ప్రక్రియలో భాగంగా ప్రవేశపెట్టిన స్వీయ గణన (Self-Enumeration) విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. స్వీయ గణన అనేది కేవలం వివరాల నమోదు మాత్రమే కాదని, అది దేశం పట్ల మనకు ఉన్న బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 10 లక్షల కుటుంబాలు ఉన్నాయని, కానీ ఇప్పటి వరకు సుమారు 32,000 కుటుంబాలు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకున్నాయని, మిగిలిన వారు కూడా వెంటనే స్పందించి తమ కుటుంబ వివరాలను స్వీయ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సెన్సస్ అనేది భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు 10 సం.లకు ఒకసారి నిర్వహించే ఒక బృహత్తర ప్రక్రియ అని, ఇందులో ప్రజలు నమోదు చేసే, తెలిపే వివరాలు మన దేశ అభివృద్ధికి, సంక్షేమానికి రచించే ప్రణాళికల కోసమే వినియోగిస్తారని, ఎవరికి ఈ వివరాలు షేర్ చేయరని, గోప్యంగా ఉంటాయని ఎలాంటి అపోహలు లేకుండా తమ పూర్తి వాస్తవిక వివరాలను నమోదు చేయాలని కోరారు. జనగణన వివరాలు ఇస్తే ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయనే అపోహలను వీడాలని కలెక్టర్ సూచించారు. సెన్సస్ డేటాను ఏ పథకాలను నిలిపివేయడానికి వాడరని, ఇది చట్టబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఒక ప్రాంతంలో జనాభా ప్రాతిపదికన ఆసుపత్రులు, కార్యాలయాలు, రవాణా సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి ప్రజా అవసరాలను ప్రణాళిక (Planning) చేయడానికి, అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఈ సమాచారం ఎంతో అవసరమని వివరించారు. జిల్లాలోని ప్రజలందరూ డిజిటల్ గా వెబ్సైట్ నందు డెస్క్ టాప్ లేదా మొబైల్ నందు జనగణన స్వీయ నమోదులో వివరాలు సులభంగా నమోదు చేయవచ్చని, సరళమైన వివరాలు మాత్రమే ఉంటాయని తప్పకుండా తమ కుటుంబ వివరాలు నమోదు చేయాలని, మే 1 నుండి 30 వరకు జనగణన ఎన్యూమరేటర్లు ఇంటింటికి గృహ సందర్శనకు వచ్చినప్పుడు, వారికి కేవలం ఈ స్వీయ నమోదు ఐడి చెబితే సరిపోతుందనీ వారు మీ వివరాలను రీ-వెరిఫై చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేస్తారనీ, వెరిఫికేషన్ ప్రక్రియ సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఇదివరకే అన్ని స్థాయిల్లో అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చి గ్రామస్థాయి వరకు విస్తృత ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను చార్జ్ అధికారులుగా నియమించి సమన్వయంతో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మాస్టర్ ట్రైనర్ లో ఫీల్డ్ ట్రైనర్ల ద్వారా ఎన్యుమరేటర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఇంకా స్వీయ నమోదుకు ఐదు రోజులే ఉన్నందున విస్తృతంగా మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలందరూ సహకరించి ఈ జనగణ 2027 కార్యక్రమాన్ని విజయంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.- ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా సెన్సస్ అధికారి మలోల మాట్లాడుతూ ఈ నెల ఏప్రిల్ 16 నుండి 30 వరకు ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుందనీ ప్టేజా//:ఒవ.ఎవఅంబం.స్రశీజ.ఱఅ వెబ్సైట్ లో లాగిన్ అవ్వడం ద్వారా కేవలం ఒక క్లిక్‌తో మీ కుటుంబ వివరాలను సురక్షితంగా డిజిటల్ గా నమోదు చేసుకోవచ్చని, జన గణన 2027 లో పాల్గొని స్వీయ గణన నమోదు చేయడం దేశం పట్ల గౌరవం అని తెలిపారు. ఇంటి యజమాని పేరు, మొబైల్ నంబర్ ఇచ్చి ూూ ద్వారా లాగిన్ అవ్వాలనీ, తెలుగుతో సహా 16 భాషల్లో ఫారమ్ నింపే అవకాశం ఉందనీ, మ్యాప్‌లో మీ ఇంటి లోకేషన్‌ను ఖచ్చితంగా మార్క్ చేయాలనీ, ఇంటి నిర్మాణం, సౌకర్యాలు మరియు కుటుంబ సభ్యుల వివరాలను నింపాలనీ, వివరాల సమర్పణ తర్వాత 11 అంకెల సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడి (రాజు ×ఐ) జనరేట్ అవుతుంది. ఇది మీ మొబైల్‌కు ాామీ రూపంలో కూడా వస్తుందనీ స్వీయ నమోదు ప్రక్రియను వివరించి అవగాహన కల్పించారు. - ఈ కార్యక్రమంలో ఏఎస్పి ఇలియాజ్ భాష, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, మునిసిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డి.ఎస్.పి శ్రీనివాసులు, నీలకంఠారెడ్డి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. పద్మశ్రీ, ఆర్ఐఓ వెంకట రమణ, సిపిఓ అశోక్ కుమార్, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా స్పోర్ట్స్ అధికారి మంజుల, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దారులు రాజా, మోహన్ కుమార్, సెన్సస్ డిప్యూటీ తహసిల్దార్ మాధవరావు, ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, పలు స్వచ్ఛంద సేవ సంస్థలు, పోలీసు శాఖ అధికారులు ఉద్యోగ సిబ్బంది, మెప్మా, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, క్రీడాకారులు వాకర్స్ బృందం, యువత పుర ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగణన - మన బాధ్యత హిందూపురంలో 5ఖ రన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**హిందూపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :**

సెన్సస్-2027లో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆదివారం హిందూపురం పట్టణంలో భారీ 5ఖ రన్ నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ వారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హిందూపూర్ పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ గారు జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. సభలో సెన్సస్ యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ 5ఖ రన్ గాంధీ సర్కిల్ నుండి ప్రారంభమై, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగి తెలుగు తల్లి విగ్రహం వద్ద ముగిసింది. ప్రజలందరూ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా తమ వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించే భవిష్యత్తు ప్రణాళికలు మరియు ప్రాజెక్టులకు ఈ గణాంకాలే మూలాధారమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న తొలి దశలో ప్రతి ఇల్లు, వీధి మరియు గ్రామ పరిధిలోని గృహాల వివరాలను నమోదు చేస్తున్నారు. 2027 ఫిబ్రవరిలో జరిగే పాపులేషన్ సెన్సస్ ద్వారా కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు మరియు కుల గణన చేపట్టడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సెన్సస్ ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రాబోయే 'జనాభా గణన 2027' అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జనాభా గణన ప్రాముఖ్యతను వివరించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు జనాభా గణనపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ విజేతలుగా ఎంపిక చేయడం జరిగింది. విజేతలకు ఈ కార్యక్రమంలో భాగంగా జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై అవగాహన పెంచడం విశేషం అని కలెక్టర్ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ,హిందూపూర్ మున్సిపల్ కమిషనర్మల్లికార్జున,ఆర్డీఓ ఆనంద్ కుమార్, డిఎస్పి మహేష్,తహశీల్దార్ వెంకటేశు,మడకశిర తహసీల్దార్ మైనుద్దీన్, మరియు ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.














# బీసీ గళంతో దద్దరిల్లిన అనంత

**- బీసీలే వైసీపీకి వెన్నెముక..**

**- బీసీ గళంలో పలువురు నేతలు**

**- బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిని బీసీ గళం కార్యక్రమానికి భారీగా తరలిన నాయకులు, కార్యకర్తలు**

**- ముఖ్యఅధితులుగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అనంత, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్**








**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :**
తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా జ్యాప్యం చేస్తున్న నేపద్యంలో వైయస్ జగన్ మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపుతో.. వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 'బీసీ గళం' నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిని బీసీ గళం కార్యక్రమానికి నాలుగు జిల్లాల నుండి వేలాధిగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు హాజరయ్యారు. వీరితో పాటు మాజీ మంత్రి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్సీలు మంగమ్మ, భరత్, మాజీ ఎమ్మెల్సీ శివరాం రెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాదవ్, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ వశీం, పలు మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు. ముందుగా జ్యోతిరావ్‌పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగతనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ..

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక పదవులు బీసీలకు కేటాయించి బీసీలకు అండగా నిలిచిందన్నారు. 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం బీసీలే టీడీపీకి పట్టుకొమ్మలు అంటూ అధికారంలోకి వచ్చాక నిలువునా మోసం చేసందన్నారు. బీసీలకు సముచిత స్థానం ఒక్క వైయస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమౌతుందన్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు అండగా నిలిచి బీసీలకు భరోసా కల్పించారన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు..

### మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..

2019 ఎన్నికల ముందు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ గర్జన పేరుతో బీసీల గళాన్ని వినిపించామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువారం బీసీల అభ్యున్నతికి రూ.1.70క్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. 24 మంత్రి పదవుల్లో బీసీలకే 11 మంత్రి పదవులు కేటాయించి బీసీలకు పెద్దపీట వేశారన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ పదవుల్లో కూడా 85 వేల మంది బీసీలకు కేటాయించిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కరోన సమయంలో కూడా ప్రతి పేదవాడికి అండగా నిలిచామన్నారు. కూటమి ప్రభుత్వ మంత్రులు కూడా బీసీలు అయితే.. ఎప్పుడూ బీసీల గురించి మాట్లాడుకుండా ఎప్పుడూ వైయస్ జగన్‌ను విమర్శించడం.. చంద్రబాబుకు జేజేలు కొట్టడమే సరిపోతుంది తప్పా.. ఏరోజు కూడా బీసీల గురించి మాట్లాడిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మనందరం కలిసి మళ్లీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు.

### బీసీ రమేష్ గౌడ్ మాటాడుతూ..

బీసీల అభ్యున్నతికి పాటు పడ్డ ఒకేఒక్క నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలియజేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, టీడీపీకి బీసీలే వెన్నెముక అని చెప్పుకుంటూ బీసీలను నిలువునా మోసం చేశాడన్నారు. ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలపై టీడీపీ ప్రభుత్వంలో అనేక దాడులు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల ముందు బీసీ, ఎస్సీ, ఎస్టీ వారికి 50 యేళ్లకే ఫించన్ అని చెప్పి అధికారంలోకి వచ్చాక మరిచారన్నారు. కూటమి ఎంపీలు పార్లమెంట్ సమావేశాలలో ఒక్కసారైనా బీసీల గురించి పార్లమెంట్ సమావేశాలలో మాట్లాడారా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీలు, గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు నిర్మిస్తే.. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వం పెత్తందారులకు మాత్రమే పని చేస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో దుర్మార్గమైన పరిపాలన చేసిన వ్యక్తిగా నారా చంద్రబాబు నాయుడు మిగిలిపోతారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటి గుమ్మం దగ్గరకు నాయకులే వచ్చేలా చేసిన వ్యక్తి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. ఇప్పటికే మనందరం అపద్దానికి, మోసానికి ఓటు చేశామని ఆ తప్పును మళ్లీ వచ్చే ఎన్నికల్లో సరిచేసుకుని వైసీపీకి ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకందామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలు అంటే జగన్.. జగన్ అంటే బీసీలు.. ఒక సామాన్య కార్యకర్త అయిన తననను శాసన మండలి పంపిన వ్యక్తి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో కూటమి ప్రభుత్వం ఇదివరకే సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అనే కార్యక్రమాన్ని ఏమి చేశారని సభలు నిర్వహించారో తెలియజేయాలన్నారు. సూపర్ సిక్స్‌లో మొదటి హామీ 20లక్షల ఉద్యోగాల కల్పిస్తామని ఇచ్చిన హామిని ఎప్పుడు నెరవేర్చారో తెలపాలని, శాసన మండలిలో ముఖ?యమంత్రి 6 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెబితే.. ఓ మంత్రి 5లక్షల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారని, అయితే అన్ని లక్షల ఉద్యోగాలు ఎవరికి ఇచ్చారో చెప్పాలని అదే సభలోనే ప్రశ్నించడం జరిగిందన్నారు. ఒకే సంతకంతో 1.32లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే 33 లక్షల పించన్లు ఉంటే దానిని 66 లక్షల ఫించన్లకు పెంచారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉన్న వాటిలోనే 6లక్షల ఫించన్లను తొలగించిందన్నారు. బీసీల అభ్యున్నతికి వైసీపీ ప్రభుత్వంలో రూ.లక్ష 70వేల కోట్లు వెచ్చించారన్నారు. బీసీలందరం వైయస్ జగన్‌కు అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు..

### మాజీ మంత్రి శంకరనారాయణ మాట్లాడుతూ..

తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని చేప్పుకుంటూనే బీసీలకే సముచిత న్యాయం చేయలేదన్నారు. ఎన్నికల ముందు టీడీపీ కూటమి పార్టీ బీసీల రక్షణ చట్టం తీసుకొస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఇప్పటికీ నెరవేర్చలేదని, బీసీలకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసందన్నారు.

### మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ..

బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదని బీసీలు అంటే బ్యాక్ బోన్ అని చెప్పిన వ్యక్తి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి ఒక్క రూపాయి పేదవాడికే అందిందన్నారు. నా బీసీలు.. ఎస్సీ ఎస్టీలు, మైనార్టీలు అని చెప్పి అండగా నిలిచిన జగన్‌కే అన్యాయం జరిగిందన్నారు. ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రతిపక్షంలో ఉండి ప్రశ్నిస్తే.. కేసులు, దాడులు, ఇబ్బందులు పెట్టడం కూటమి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ఎన్ని కేసులు పెట్టిన జగన్ సైనికులు బయపడేది లేదన్నారు.

### మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ..

తెలుగుదేశం పార్టీలో బీసీలకే తీవ్ర అన్యాయం జరుగుతుందని, టీడీపీ పార్టీ బీసీల పార్టీ అంటూనే బీకే పార్థసారధి, కాలవ శ్రీనివాసులు లాంటి వ్యక్తులకే తీవ్ర అన్యాయం చేసిందన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచిన గత ఐదేళ్లలో బీసీలకే అధిక సీట్లు కేటాయించి బీసీలకు అండగా నిలిచారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా ఎంపీపీ, జడ్పీటీసీ లాంటి పదవులు బీసీలకే ఎక్కువ కేటాయించి బీసీలకు పెద్దపీట చేశామన్నారు.

### మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.

చంద్రబాబు నాయుడు చేసిన మోసాలకు వ్యతిరేఖంగా నేడు అనంతలో 'బీసీ గళం' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఎర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అత్యున్నత ప్రాధాన్యతనిచ్చి బీసీలకు పెద్దపీట వేశారన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత చేనేతలకు అండగా నిలిస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ధర్మవరం నియోజకవర్గంలో అదే చేనేతలతో వసూళ్లకు తెర లేపారన్నారు. 2029 ఎన్నికల్లో బీసీలందరూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు.

### మాజీ ఎంపీ గోరంట్ల మాదవ్ మాట్లాడుతూ..

ప్రతి చోట బీసీలు గళాన్ని పెంచి జగన్‌కు అండగా నిలవాలన్నారు. చట్టసభల్లో బీసీల రక్షణ బిల్లు పెట్టిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడేనన్నారు. 8 రాజ్యసభలో సీట్లలో బీసీలకే 4 సీట్లు కేటాయించి బీసీలకు అండగా నిలిచింది జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌లు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు లాంటి పదవుల్లో బీసీలకే అధికంగా కేటాయించారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి ప్రేమ లేదన్నారు.

### . మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ..

రాష్ట్రంలో ప్రజలను కూటమి ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోందని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు ఏమీ చేయలేదన్నారు. బీసీలకు అన్ని విధాలుగా రాజ్యాంధికారం కల్పించాలన్నదే జగన్‌మోహన్‌రెడ్డి యొక్క లక్షమన్నారు. న్యాయం కోసం ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, దాడులు చేయడం వంటి వాటికి ఏ ఒక్క వైసీపీ కార్యకర్త భయపడే ప్రసక్తే లేదన్నారు. రానున్న రోజుల్లో అందరూ కలిసిగట్టుగా కూటమి ప్రభుత్వం పై పోరాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# బీసీలకు గుర్తింపు ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే -- వడ్డే సిమెంట్ పోలన్న

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :**
అనంతపురం నగరంలోని తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో టిడిపి బీసీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సమాజానికి నిజమైన గౌరవం, ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు రాజకీయ, సామాజికంగా పెద్దపీట వేసిందని, అనేక కీలక పదవులు, అవకాశాలు కల్పించి వారి అభివృద్ధికి కట్టుబడి పనిచేసిందని తెలిపారు. స్థానిక సంస్థల నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీసీలకు అధిక ప్రాతినిధ్యం ఇచ్చిన పార్టీ టిడిపి మాత్రమేనని గుర్తు చేశారు.అదే సమయంలో గత వైసిపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, ఆ పాలనలో బీసీలపై అన్యాయాలు, వివక్ష, అవకాశాల లోపం ఎక్కువగా జరిగాయని ఆరోపించారు. బీసీ నాయకులను పక్కన పెట్టడం, కేవలం నామమాత్రపు పదవులు ఇవ్వడం, అసలు కీలక నిర్ణయాధికార పదవులను ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందన్నారు

.ప్రస్తుతం బీసీ గళం అంటూ మాట్లాడుతున్న వారు గతంలో జరిగిన అన్యాయాలపై ఎందుకు మౌనం వహించారో ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. బీసీలపై కపట ప్రేమ చూపించే ప్రయత్నాలను ప్రజలు గుర్తిస్తున్నారని, ఇక మోసపోవడం లేదన్నారు.బీసీ సమాజం అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేసే శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందని, భవిష్యత్తులో కూడా బీసీలకు మరింత ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పద్మశాలి అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, నాయి బ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, రజక అభివృద్ధి సంక్షేమ సంఘం డైరెక్టర్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# సింగపూర్ అధికారిక పర్యటనలో భాగంగా ఆరో రోజు మంత్రి సత్యకుమార్ యాదవ్



**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :**
సింగపూర్ అధికారిక పర్యటనలో భాగంగా ఆరో రోజు మంత్రి సత్యకుమార్ యాదవ్ మంత్రుల బృందంతో కలిసి డాక్టర్ ప్రేమ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక "టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్" (ఋశ) సెషన్‌లో పాల్గొన్నారు. రెండు విడతలుగా జరిగిన ఈ సెషన్‌లో, పరిపాలనలో ఎదురయ్యే క్లిష్టమైన సవాళ్లు మరియు అత్యవసర పరిస్థితులను కృత్రిమంగా సృష్టించి (Simulated Scenarios), వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై లోతైన అధ్యయనం చేశారు. క్షేత్రస్థాయిలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరియు వేగవంతమైన స్పందన (ఋజూఙుం =వంజూశీఅంవ) ఎంత కీలకమో ఈ వ్యూహాత్మక విన్యాసం ద్వారా వారు పరిశీలించారు.ముఖ్యంగా, సంక్షోభ సమయాల్లో వనరులను ఎలా కేటాయించాలి, సమాచార మార్పిడిలో లోపాలు లేకుండా ఎలా చూసుకోవాలి మరియు తక్కువ సమయంలో గరిష్ట ఫలితాలను ఇచ్చే నిర్ణయాలు ఎలా తీసుకోవాలి అనే అంశాలపై ఈ సెషన్ సాగింది. పరిపాలనా యంత్రాంగం యొక్క సంసిద్ధతను పరీక్షించే ఇటువంటి అధునాతన పద్ధతులను మన రాష్ట్రంలో కూడా అమలు చేయడం ద్వారా, పౌర సేవలను మరింత మెరుగుపరచవచ్చని మరియు ఏదైనా విపత్తు ఎదురైనప్పుడు నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించవచ్చని మంత్రి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. క్రమశిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన పాలనే సింగపూర్ విజయరహస్యమని ఈ సెషన్ ద్వారా మరోసారి స్పష్టమైంది.

# ఈ నెల 27 న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- అర్జీలను »»meekosam.ap.gov.in" వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**

**- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి, కదిలించే వార్త, కలెక్టరేట్, ఏప్రిల్ 26:**
ఈ నెల 27న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "ఎవవనిశీఖఎ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అనంతలో "బీసీ గళం"

- బీసీల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిరంకుశ వైఖరిని నిరసిస్తూ వైయస్సార్ సీపీ బీసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో లి"బీసీ గళం"







**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :**

కార్యక్రమంలో వైయస్సార్ సీపీ రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైయస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్, ఎమ్మెల్సీలు భరత్, మంగమ్మ, శివరామిరెడ్డి, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, లక్కప్ప, కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మంత్రి శంకర్ నారాయణ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైయస్సార్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, బీసీ విభాగం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మేధావులు, బీసీ అనుబంధం విభాగాల నాయకులు తదితరులు పెద్దఎత్తున హాజరయ్యారు.



పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వైయస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి బీసీ లకు వెన్నంటే ఉంటూ అధికారంలో వారిని భాగస్వామ్యులను చేశారు. మరి గత ఎన్నికల సమయంలో చంద్రబాబు బీసీ లను అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరచి స్వలాభాలు చూసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా బీసీ లను ఎం న్యాయం చేసారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీ లకు సరైన గౌరవం, సముచిత స్థానం కల్పించే శక్తి జగన్మోహన్ రెడ్డి కి ఉంది తప్ప ఇంకెవ్వరికీ లేదన్నారు. రానున్న రోజుల్లో బీసీలు అందరూ ఏకతాటిపైకి వచ్చి జగన్మోహన్ రెడ్డి ను ముఖ్యమంత్రి ను చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి తోనే బీసీల అభ్యున్నతి సాధ్యమన్నారు.



అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. బీసీ లు అంటే బ్యాక్ వర్డ్ కాదు బ్యాక్ బోన్ అని చాటి చెప్పిన ఏకైన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. 2019 ఎన్నికల సమయంలో బీసీ గర్జన లో జగన్మోహన్ రెడ్డి ఏదైతే హామీలు ఇచ్చారో అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నింటినీ తూచాతప్పకుండా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. బీసీ ల సంక్షేమం కోసం లక్షా ఎనభై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే అని దక్కుతుందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 24 మంది మంత్రులకు గాను 11 మంది బీసీ లను మంత్రులను చేసారని గుర్తు చేశారు. మరి ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల్లో బీసీలకు చేసింది ఏంటి అని ప్రశ్నించారు. కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలయాపన చేస్తున్నారు. ఎంతసేపు జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడం, చంద్రబాబు ని పొగడడం తప్పితే బడుగు బలహీన వర్గాల ప్రజలను గురించి ఎవ్వరు ఆలోచించే పరిస్థితి లేదని విమర్శించారు. అందరూ ఐక్యతతో కూటమి ప్రభుత్వం పై పోరాడుతూ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ను చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## వైయస్సార్ సిపి బీసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ...

గత ఎన్నికల సమయంలో బీసీ లకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ పేరుతో బీసీ లపై అక్రమ కేసులు పెడుతూ బీసీలను అణచివేతకు గురి చేయతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి బీసీ లను బ్యాక్ బోన్ గా చూస్తూ రాజ్యాధికారంలో భాగస్వామ్యులను చేస్తే.. చంద్రబాబు బీసీ ల హక్కుల కాలరాస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో బీసీ లు అందరూ ఏకమై జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ను చేసుకుంటేనే బీసీ లకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.వైయస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్తగా ఉన్న నన్ను గుర్తించి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ ను చేశారని కొనియాడారు. బీసీలు అంటే జగన్, జగన్ అంటే బీసీలు అని నినదించారు. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా బిసిలకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయలేదని విమర్శించారు. బీసీ ఆడబిడ్డలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానన్న హామీ ఏమైందాటు ప్రశ్నించారు. 2024 ఎన్నికల సమయంలో బీసీ లకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని చంద్రబాబు తుంగలో తొక్కారని విమర్శించారు. బీసీ లకు న్యాయం చేసే ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని రానున్న 2029 ఎన్నికల్లో జగన్ మరీ ముఖ్యమంత్రి ను చెలుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని. రానున్న రోజుల్లో అందరూ కలిసిగట్టుగా కూటమి ప్రభుత్వం పై పోరాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## మాజీ మంత్రి శంకరనారాయణ మాట్లాడుతూ..

తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని చేప్పుకుంటూనే బీసీలకే సముచిత న్యాయం చేయలేదన్నారు. ఎన్నికల ముందు టీడీపీ కూటమి పార్టీ బీసీల రక్షణ చట్టం తీసుకొస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఇప్పటికీ నెరవేర్చలేదని, బీసీలకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసందన్నారు..

## మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ..

బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాసెస్ కాదని బీసీలు అంటే బ్యాక్ బోన్ అని చెప్పిన వ్యక్తి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి ఒక్క రూపాయి పేదవాడికే అందిందన్నారు. నా బీసీలు.. ఎస్సీ ఎస్టీలు, మైనార్టీలు అని చెప్పి అండగా నిలిచిన జగన్‌కే అన్యాయం జరిగిందన్నారు. ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రతిపక్షంలో ఉండి ప్రశ్నిస్తే.. కేసులు, దాడులు, ఇబ్బందులు పెట్టడం కూటమి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ఎన్ని కేసులు పెట్టిన జగన్ సైనికులు బయపడేది లేదన్నారు..

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ..

తెలుగుదేశం పార్టీలో బీసీలకే తీవ్ర అన్యాయం జరుగుతుందని, టీడీపీ పార్టీ బీసీల పార్టీ అంటూనే బీకే పార్ధసారధి, కాలవ శ్రీనివాసులు లాంటి వ్యక్తులకే తీవ్ర అన్యాయం చేసిందన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచిన గత ఐదేళ్లలో బీసీలకే అధిక సీట్లు కేటాయించి బీసీలకు అండగా నిలిచారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా ఎంపీపీ, జడ్పీటీసీ లాంటి పదవులు బీసీలకే ఎక్కువ కేటాయించి బీసీలకు పెద్దపీట చేశామన్నారు. మాజీ ఎంపీ గోరంట్ల మాదవ్ మాట్లాడుతూ.. ప్రతి చోట బీసీలు గళాన్ని పెంచి జగన్‌కు అండగా నిలవాలన్నారు. చట్టసభల్లో బీసీల రక్షణ బిల్లు పెట్టిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడేనన్నారు. 8 రాజ్యసభలో సీట్లలో బీసీలకే 4 సీట్లు కేటాయించి బీసీలకు అండగా నిలిచింది జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌లు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు లాంటి పదవుల్లో బీసీలకే అధికంగా కేటాయించారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి ప్రేమ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలకు వ్యతిరేఖంగా నేడు అనంతలో 'బీసీ గళం' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఎర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అత్యున్నత ప్రాధాన్యతనిచ్చి బీసీలకు పేద్దపీట వేశారన్నారు. 2029 ఎన్నికల్లో బీసీలందరూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు.



# పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు 2 రిజర్వాయర్లు నింపడమే నా జీవిత ఆశయం.

- ఉమ్మడి జిల్లాలోని సత్యసాయి జిల్లాను వేరుగా చూడొద్దు. అభివృద్ధిలో సమాన దృష్టితో చూడండి.
- సిజేరియన్ ప్రసవాలు పూర్తిగా తగ్గించే చర్యలు తీసుకోండి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా వైద్య ఆరోగ్యశాఖ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి .
- మే 15 నాటికి రైతులకు విత్తన వేరుశెనగ కాయలు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోండి.
- మనల్ని ఎన్నుకున్న ప్రజలకు మనమంతా జవాబుదారులం.
- కలిసికట్టుగా అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేద్దాం
- పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి
- అనంతపురం జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో
- పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి, కదిలించే వార్త, ఏప్రిల్ 26 :**

పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులతో పాటు 2 రిజర్వాయర్లను ఈ మూడేళ్లలో నింపడమే నా జీవిత ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం లోనీ జిల్లా పరిషత్ హాల్లో శనివారం జరిగిన ఉమ్మడి జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.

## సత్య సాయి జిల్లాను వేరుగా చూడొద్దు. ఉమ్మడి అనంత జిల్లాగా చూడండి

జిల్లా పరిషత్ సమావేశాల్లో ఉమ్మడి జిల్లాను సమావేశంలో సమాన దృష్టితో చూడాలని సత్యసాయి జిల్లాను వేరుగా చూడకుండా ఉమ్మడిఅనంత జిల్లా ఒక్కటే అనే భావంతో చూడాలని జిల్లా పరిషత్ సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చురకలాంటించారు. గత మూడు జిల్లా పరిషత్ సమావేశాలకు తాను హాజరయ్యానని ,ఈ మాత్రం ఇంప్రూమెంట్ లేకుండా కేవలం తూతూ మంత్రంగా సమావేశాలుబ్నిర్వహించారు కానీ సమస్యల పరిష్కారానికి ఏమాత్రం చిత్తశుద్ధితో పనిచేయలేదని అధికార యంత్రంగంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు జిల్లా పరిషత్ సమావేశానికి ఎంతో ప్రాధాన్యతగా భావించి వేసవిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారం కోసం ఈ సమావేశానికి వస్తే ఒక్క అనంతపురం జిల్లా అధికారులే మాత్రమే హాజరయ్యారని గుర్తు చేశారు. సత్యసాయి జిల్లా నుంచి ఏ ఉన్నతాధికారులు కానీ జిల్లా అధికారులు కానీ ఈ సమావేశంలో లేకపోవడంపై ఎమ్మెల్యే పల్లె సింధూర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరం పనిచేయాలనే చిత్తశుద్ధి ఉండాలనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మనమంతా ప్రజలకు జవాబుదారులుగా వారి సమస్యల పరిష్కారం కోసం గ్రామాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలనే ధ్యాస ,తపన ఉండాలని ఆ ఆలోచనతో తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అధికారులకు హితవు పలికారు.

## నియోజకవర్గంలో సాగునీరు త్రాగునీటి సమస్యలపై.

పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులు ,2 రిజర్వాయర్లు నిర్మాణం కోసం రూ.864 కోట్ల ప్రాజెక్ట్ అయితే ఇందులో భూసేకరణ కోసం 90 కోట్లు అవసరం కాగా, ఇందులో కేవలం రూ. 40 కోట్లు మాత్రమే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయనీ అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ,పుట్టపర్తి నియోజకవర్గంలో 20 వేల ఎకరాలు సాగులోకి వచ్చి మరో కోస్తా ఆంధ్రగా మారుతుందని అన్నారు. మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు .

## త్రాగునీటి సమస్యపై

అదేవిధంగాగత ప్రభుత్వ హయంలో జరిగిన తప్పిదాల వల్ల నియోజవర్గంలోనీ ఆమడ గూరు ,ఓడి చెరువు , నల్లమాడ మండలంలోని 260 గ్రామాలకు సత్యసాయి త్రాగునీటి నీటిసరఫరా పూర్తిగా ఆగిపోయిందని గుర్తు చేశారు. గత 30 ఏళ్ల వేసిన పైప్ లైన్ డ్యామేజ్ కావడం వల్ల నీటి సరఫరా ఆగిపోయిందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పాత పైప్ లైన్ తొలగించి కొత్త పైప్ లైన్ వేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. త్వరగా వీటిని నిర్మాణం పనులు పూర్తి చేసి 260 గ్రామాలకు త్రాగునీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎప్పట్లోగా వీటిని పూర్తి చేస్తారో ప్రజలకు తెలపాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కోరారు .

## భూగర్భ జలాల పెంపుపై

అదే విధంగా మరో రెండు మాసాల్లో వర్షాకాలం మొదలవుతుందని భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఒక్కరు ఇంటి వద్ద వాటర్ హార్వెస్టర్ తో పాటు ప్రతి రైతు ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకునేలా సన్నద్ధం చేస్తే ఎంతో ఉపయోగం ఉంటుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## వైద్య ఆరోగ్య సేవలపై

అదే విధంగా ఓ ఆర్ ఎస్ టెట్రా ప్యాకెట్లలో షుగర్ పరిమాణం ఎక్కువగా ఉండటం వల్ల డయాబెటిక్ రోగులకు తీవ్ర ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందనీ వీటికి బదులుగా ఓ ఆర్ ఎస్ పొడి ప్యాకెట్లు ఇస్తే బాగుంటుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికీ తీసుకెళ్లారు. జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని దీనివల్ల మహిళల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వీటి నివారణ కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయంపై ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువ మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని,ఈ దులో ఎక్కువ వేరుశనగ పంటపై ఎక్కువగా సాగు చేస్తారని గుర్తు చేశారు . ఉమ్మడి అనంత జిల్లాలో గతంలో 7 లక్షల హెక్టార్లకు పైగా వేరుశనగ సాగు చేసే వారిని రాను రాను అది బాగా తగ్గిపోయి ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలో కేవలం 4 లక్షల హెక్టార్లలో మాత్రమే వేరుశనగ సాగు చేస్తున్నారని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.గత ఏడాదిలో సత్యసాయి జిల్లాకు 1 .50 లక్షా క్వింటాళ్లు వేరుశనగ విత్తన కాయల పంపిణీ చేశారని వీటిని మొత్తం 2 లక్షల క్వింటాళ్లుకి పెంచి వేరుశనగ విత్తన కాయలు సేకరించే విధంగా ప్రభుత్వానికి ప్రతిపదనలు పంపాలని ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి వ్యవసాయ అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలో పశుగ్రాసం కొరత ఎక్కువగా ఉందని వీటికి ప్రత్యామ్నాయంగా రైతులకు పశుగ్రాసం, పశువుల దాణ కొనుగోలు చేసి ప్రభుత్వ రాయితీతో రైతులకు అందించే విధంగా వ్యవసాయ శాఖ , పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికార యంత్రంగానికి సూచించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710